తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
ఎడిటర్: గడ్డం నాగరాజు గౌడ్
94949 23460

https://epaper.tharangalu.in
RNI. TELTEL / 2022 / 83463
జాతీయ దిన ప్రతిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
శుక్రవారం
24 ఏప్రిల్ 2026
సంపుటి 03
సంచిక 196
పేజీలు 8
వెల రూ.5.00

Published From : Hyderabad,Circulated:Telangana,Andhrapradesh
Epaper: www.tharangalu.in.com

## బెంగాల్లో ఇక అధికారం బిజెపిదే



- చొరబాట్లను పూర్తిగా నిరోధిస్తాం
- ఎన్నికల ప్రచారంలో అమిత్ షా కీలక వ్యాఖ్యలు

కోల్‌కతా,ఏప్రిల్23 తరంగాలు ప్రతినిధి: పశ్చిమ బెంగాల్‌లో ఈసారి అధికారం భాజపాదేనని కేంద్ర హోంమంత్రి అమిత్ షా విశ్వాసం వ్యక్తం చేశారు. తొలి విడత పోలింగ్ ముగుస్తున్న తరుణంలో బెంగాల్‌లో తాము పూర్తి మెజార్టీతో ప్రభుత్వం ఏర్పాటు చేయబోతున్నామని వ్యాఖ్యానించారు. తమ ప్రభుత్వం రాగానే చొరబాట్లను పూర్తిగా కట్టడి చేస్తామని అన్నారు. ఇంతకాలం మమతా బెనర్జీ చొనబాట్లను ప్రోత్సహిస్తూ దేశ బవిష్తయ్‌కు సవాల్ విసిరారని మండిపడ్డారు. హుగ్లీ జిల్లాలోని బాలాగఢ్‌లో ఏర్పాటు చేసిన రెండో విడత ఎన్నికల ప్రచార సభలో ఆయన ప్రసంగించారు. మే 5న దీదీ ఆట ముగుస్తుంది. భాజపా ప్రభుత్వం

మిగతా 2వ పేజిలో..

## 2029 నుంచే మహిళా బిల్లు



- అమలుకు ప్రధాని మోడీ చర్యలు
- అడ్డుకున్న విపక్షాలను మహిళలు నిలదీయాలి
- కేంద్రమంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ

విజయవాడ,ఏప్రిల్23 తరంగాలు ప్రతినిధి: మహిళలకు 33 శాతం రిజర్వేషన్‌ను 2029 ఎన్నికల నుంచే అమలు చేసేలా ఎన్డీఏ ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ తెలిపారు. 25 ఏళ్లుగా ఈ బిల్లును అడ్డుకున్న విపక్షాలు మరోసారి ఆటంకపరుస్తున్నాయని మండిపడ్డారు. ఈ మేరకు మహిళా రిజర్వేషన్ బిల్లుపై కేంద్రమంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రధానిగా నరేంద్ర మోదీ బాధ్యతలు స్వీకరించిన తర్వాత ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన కార్యక్రమాల్లో 'నారీ శక్తి వందన్ అధినియం' ఒకటని అన్నారు. విజయవాడలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. మహిళలకు చట్టసభల్లో సముచిత ప్రాతినిధ్యం కల్పించాలనే ఉద్దేశంతో ఈ చట్టాన్ని ముందుకు తీసుకొచ్చామని

మిగతా 2వ పేజిలో..



## రెండు రాష్ట్రాల్లో ముగిసిన పోలింగ్

- ప్రశాంతంగా ముగిసిన ఓటింగ్
- భారీగా పోలింగ్ శాతం నమోదు

న్యూఢిల్లీ,ఏప్రిల్23తరంగాలు ప్రతినిధి: దేశంలో కీలక రాష్ట్రాలైన తమిళనాడు, పశ్చిమ బెంగాల్‌లో అసెంబ్లీ ఎన్నికల తొలి దశ పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. పోలింగ్ కేంద్రాల వద్ద సాయంత్రం 6 గంటల వరకు క్యూలో ఉన్న ఓటర్లకు ఓటు వేసే అవకాశం కల్పించారు. ఈ దశలో రికార్డు స్థాయిలో పోలింగ్ నమోదు కావడం విశేషంగా మారింది. రెండు రాష్ట్రాల్లోనూ రికార్డు స్థాయిలో పోలింగ్ నమోదైంది. ఈ సాయంత్రం 5గంటల వరకు తమిళనాడులో 82.24శాతం పోలింగ్ నమోదు కాగా, పశ్చిమ బెంగాల్ తొలి విడత ఎన్నికల్లో 89.93శాతం నమోదైనట్లు ఎన్నికల సంఘం వెల్లడించింది. చెన్నైలో 81.34శాతం పోలింగ్ నమోదైనట్లు అధికారులు తెలిపారు. అలాగే, బెంగాల్‌లోని దక్షిణ్ దినాజ్‌పుర్‌లో

మిగతా 2వ పేజిలో..

## ఇంధన భద్రతపై భారత్ దృష్టి

### గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తిపై ప్రణాళికలు

న్యూఢిల్లీ,ఏప్రిల్23 తరంగాలు ప్రతినిధి: ఇంధన భద్రతకు భారత్ పెద్ద పీట వేస్తోంది. సబ్సిడీలు ఇచ్చి దేశీయంగా డిమాండ్‌ను పెంచడంపై దృష్టి పెట్టింది. భవిష్యత్ ఇంధనంగా రూపొందనున్న హరిత హైడ్రోజన్ రంగంపై పట్టు సాధించేందుకు చైనా, భారత్‌లు చాలా వ్యూహాత్మకంగా పావులు కదుపుతున్నాయి. పెద్ద ఎత్తున గ్రీన్ హైడ్రోజన్ అంటే పునర్వినియోగ ఇంధనాన్ని ఉపయోగించడం ద్వారా నీటి ఎలక్ట్రాలసిస్ ద్వారా ఉత్పత్తయ్యే హైడ్రోజన్ ఉత్పత్తి సామర్థ్యాన్ని నిర్మించుకునేందుకు ఇరు దేశాలు పెద్ద మొత్తంలో నిధులను ఖర్చు చేస్తున్నాయి. అయితే పారిశ్రామిక ఆధిపత్యాన్ని నిలుపుకోవడంపై చైనా దృష్టి కేంద్రీకరించగా, పశ్చిమ దేశాల్లో ఈ రంగంలో కొంత స్తబ్దత నెలకొన్న నేపథ్యంలో ఇరు దేశాలు ఈ రంగంలో తమ మార్కెట్‌ను పెంచుకోవడానికి చూస్తున్నాయి. ఇందుకు అవసరమైన రాజకీయ సంకల్పం, ఆర్థిక తోడ్పాటు సమకూర్చుకుంటున్నాయి. వాతావరణ కాలుష్యానికి ఇతోధికంగా దోహదపడుతున్న బొగ్గుకు దూరంగా వెళ్లాలని చైనా ప్రయత్నిస్తోంది. ఇందుకోసం 200కోట్ల డాలర్ల ప్రాజెక్టులో భాగమైంది. భారత్ దాదాపుగా 210కోట్ల డాలర్ల విలువ చేసే సబ్సిడీల తోడ్పాటుతో 2030కల్లా ఏటా 50లక్షల మెట్రిక్ టన్నుల హరిత హైడ్రోజన్‌ను ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇది ప్రస్తుత గ్లోబల్ మార్కెట్‌కు ఐదు రెట్లు ఎక్కువగా వుంది. అప్పటికి చైనా ఉత్పత్తికి దాదాపుగా రెట్టింపని అంచనా వేస్తున్నారు. హించిన దానికన్నా మరింత అధికంగా వ్యయ పరిమితులు నెలకొంటూ

మిగతా 2వ పేజిలో..



## రెండోరోజూ కొనసాగిన ఆర్టీసీ సమ్మె

- ఎక్కడిక్కడే నిలిచిపోయిన బస్సులు
- బలవంతంగా నడడిపేందుకు యత్నాలు
- పలుచోట్ల కార్మికులను అదుపులోకి తీసుకున్న పోలీసులు

హైదరాబాద్,ఏప్రిల్23 తరంగాలు ప్రతినిధి: తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రెండో రోజు ఆర్టీసీ కార్మికుల సమ్మె గురువారం కూడా కొనసాగింది. ఆర్టీసీ బస్సులు డిపోలకే పరిమితం కావడంతో ప్రయాణికులు నానా యాతన పడుతున్నారు. తమ న్యాయమైన హక్కుల కోసం ఉద్యమిస్తున్న ఆర్టీసీ కార్మికులపై కాంగ్రెస్ ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతున్నది. పోలీసుల పహారాలో బస్సుకు ఒక కానిస్టేబుల్‌ను పెట్టి బలవంతంగా బస్సులను నడుపాలని

మిగతా 2వ పేజిలో..



## బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో భాజపాదే విజయం

- మే4న రాష్ట్రమంతా మిఠాయిలు పంచుతాం
- ప్రశాంత వాతారణంలో ఎన్నికలు జరగడం విశేషం
- నదియాలో జరిగిన ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోదీ

కోల్‌కతా,ఏప్రిల్23 తరంగాలు ప్రతినిధి:బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో భాజపా తప్పకుండా విజయం సాధిస్తుందని ప్రధాని నరేంద్ర మోదీ ధీమా వ్యక్తం

మిగతా 2వ పేజిలో..

## నేటి నుంచి స్కూళ్లకు వేసవి సెలవులు

- తిరిగి జూన్ 12న పాఠశాలలు ప్రారంభం
- ఆర్టీసీ సమ్మెతో గ్రామాలకు వెళ్లలేని పరిస్థితి

2వ పేజిలో..

# ఆర్టీసీ ఉద్యోగులతో నేడు మంత్రుల బృందం చర్చలు

- కార్మికులు ఎలాంటి ఉద్రేకపూరిత చర్యలకు దిగొద్దు
- కాళేశ్వరం తీర్పు పరిశీలించాక తదుపరిచర్యలు
- సిబిఐ విచారణ కోసం ఒత్తిడి పెంచాలని నిర్ణయం
- మంత్రుల జీతాల్లో 50శాతం రిటైర్డ్ ఉద్యోగుల బకాయల చెల్లింపు
- వందరోజుల్లోగా బకాయిలు పూర్తిగా చెల్లింపు
- సహకార సంఘాల ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయం
- తెలంగాణ కేబినేట్ సమావేశంలో కీలక నిర్ణయాలు
- వివరాలు వెల్లడించిన మంత్రులు పొంగులేటి, ఉత్తమ్, వాకిటి




హైదరాబాద్,ఏప్రిల్23తరంగాలు ప్రతినిధి: ఆర్టీసీ ఉద్యోగులతో నేడు మంత్రుల బృందం చర్చలు జరుపనుంది. కార్మికులు ఎలాంటి ఉద్రేకపూరిత చర్యలకు దిగొద్దని కేబినేట్ విజ్ఞప్తి చేసింది. కాళేశ్వరం తీర్పు పరిశీలించాక తదుపరిచర్యలు తీసుకోవాలని, న్యాయనిపుణులతో సంప్రదించాలని, సిబిఐ విచారణ కోసం ఒత్తిడి పెంచాలని నిర్ణయం తీసుకున్నారు. మంత్రులు, ఎమ్మెల్యేల జీతాల్లో 50శాతం రిటైర్డ్ ఉద్యోగుల బకాయల చెల్లింపునకు ఉపయోగించాలని నిర్ణయించారు. వందరోజుల్లోగా బకాయిలు పూర్తిగా చెల్లింపు చేయనున్నారు. సహకార సంఘాల ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయం తీసుకుంది. తెలంగాణ కేబినేట్ సమావేశంలో కీలక నిర్ణయాల వివరాలు మంత్రులు పొంగులేటి, ఉత్తమ్, వాకిటి శ్రీహరిలు వెల్లడించారు. ఆర్టీసీ

మిగతా 2వ పేజిలో..

## ఇంధన భద్రతపై భారత్ దృష్టి

➢ మొదటి పేజి తరువాయి

వుండడంతో ఈ దశాబ్దం ప్రారంభంలో పెట్టుకున్న గ్రీన్ హైడ్రోజన్ లక్ష్యాలకు దూరంగా పశ్చిమ దేశాలు వెనక్కి మళ్ళుతున్నాయి. అదే సమయంలో ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగిన చైనా, భారత్‌లు పెద్ద ఎత్తున ఉత్పత్తికి నడుం బిగించాయి. ఈ రంగంలో రెండు దేశాల లక్ష్యాలు వేర్వేరైనా ఇరు దేశాలకు ఉమ్మడిగా వున్నది రాజకీయ సంకల్పం, అధికారం. పెద్ద ఎత్తున తయారుచేయడం ద్వారా వ్యయం తగ్గేలా, డిమాండ్ పెరిగేలా మార్కెట్‌ను ఉనికిలోకి తీసుకురావడంపై దృష్టి పెట్టాయి. రి÷నైరీలు, ఎరువుల ప్లాంట్లు, ఉక్కు తయారీ సంస్థల నుండి హామీలకు సబ్సిడీలను ముడిపెడుతూ ప్రైవేటు పెట్టుబడులను భారత్ రాబడుతోంది. ఇక్కడ ఇంధన భద్రత వుండాలనే భారత్ లక్ష్యం చాలా స్పష్టంగా వుంది. భారత్‌లో హైడ్రోజన్‌ను ప్రధానంగా దిగుమతి చేసుకున్న ఖనిజవాయువు నుండి తయారుచేస్తారు. అయితే పశ్చిమాసియాలో తాజా పరిణామాలతో నేచురల్ గ్యాస్ సరఫరా ఇబ్బందుల్లో పడింది. మరోవైపు చైనా ప్రభుత్వ రంగంలోని దిగ్గజాలను లేదా ప్రైవేటు సంస్థలను రంగంలోకి దింపడం ద్వారా పెద్ద ఎత్తున పారిశ్రామిక ప్రాజెక్టులకు సిద్ధమవుతోంది. పరిశుద్ధమైన ఇంధనం దిశగా మళ్ళాలని యావత్ పారిశ్రామిక రంగం అడుగులు వేసే తరుణంలో హైడ్రోజన్ ఉత్పత్తిలో తన ఆధిపత్యాన్ని పరిరక్షించుకోవాలని చైనా లక్ష్యంగా పెట్టుకుంది.

## ఆర్టీసీ ఉద్యోగులతో నేడు మంత్రుల బృందం చర్చలు

కార్మికుల సమ్మెపై తెలంగాణ మంత్రివర్గ సమావేశంలో కీలకంగా చర్చ జరిగింది. సమస్య పరిష్కారం దిశగా ప్రభుత్వం చర్యలు వేగవంతం చేస్తోంది. సీఎం రేవంత్‌రెడ్డి ఆర్టీసీ కార్మికులకు విజ్ఞప్తి చేస్తూ, తొందరపాటు నిర్ణయాలు తీసుకోవద్దని సూచించారు. ప్రాణాలు తీసుకోవడం సమస్యకు పరిష్కారం కాదని స్పష్టం చేసిన ఆయన.. కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని తెలిపారు. ఈ నేపథ్యంలో నేడు కార్మిక సంఘాలను చర్చలకు ఆహ్వానించాలని ప్రభుత్వం నిర్ణయించింది. మంత్రుల కమిటీతో చర్చలకు రావాలని కార్మిక సంఘాలకు పిలుపు నిచ్చింది. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో మంత్రుల బృందం కార్మిక సంఘాలతో భేటీ కానుంది. ఈ క్రమంలోనే తెలంగాణ కేబినెట్ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వివరాలు వెల్లడించారు. మీడియా సమావేశంలో ఉత్తమ్ కుమార్ రెడ్డి, వాకిటి శ్రీహరి కూడా పాల్గొన్నారు. ఇకపోతే మంత్రులు, ఎమ్మెల్యేల వేతనాల్లో 50 శాతం రిటైర్డ్ ఉద్యోగులకు చెల్లించాలని కేబినెట్ నిర్ణయించినట్లు ఆయన తెలిపారు. అలాగే, సహకార సంఘాల ఎన్నికలు నిర్వహించాలని కూడా నిర్ణయించినట్లు చెప్పారు. ఆర్టీసీ సమ్మెపై కేబినెట్‌లో సుదీర్ఘంగా చర్చ జరిగినట్లు మంత్రి పొంగులేటి తెలిపారు. సమస్య పరిష్కారానికి ఐదుగురు మంత్రులతో కార్మిక సంఘాలతో చర్చలు జరపనున్నట్లు వెల్లడించారు. కార్మికులు క్షణికావేశానికి లోనుకావొద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. కార్మికుల సమస్యల పట్ల ప్రభుత్వం సానుకూలంగా ఉందని, చర్చల ద్వారా పరిష్కారం సాధించేందుకు కృషి చేస్తామని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు. అలాగే, రెవెన్యూ రిసోర్సెస్ కమిటీని ఏర్పాటు చేసినట్లు కూడా కేబినెట్ నిర్ణయించినట్లు ఆయన తెలిపారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, కార్మికులు తొందరపడొద్దని, డిమాండ్ల పరిష్కారానికి ప్రభుత్వం సానుకూలంగా ఉందని చెప్పారు. కార్మికులు ప్రాణాలు తీసుకోవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ క్రమంలోనే, కార్మికులు సంయమనం పాటించాలని మంత్రి శ్రీధర్‌బాబు సూచించారు. ప్రాణాలు తీసుకోవడం సరైంది కాదని, ఆర్టీసీ కార్మికుల పాత్ర రాష్ట్ర సాధనలో కీలకమని పేర్కొన్నారు. ప్రభుత్వంపై నమ్మకం ఉంచాలని ఆయన కోరారు. అలాగే, కేబినెట్ సమావేశంలో కాళేశ్వరం ప్రాజెక్టు అంశంపైనా కూడా చర్చ జరిగింది. ఈ కేసులో సిబిఐ విచారణకు ఒత్తిడి తేవాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు సమాచారం. ఇకపోతే గతంలో పదేండ్లు అధికారంలో ఉన్న ప్రభుత్వం ఉద్యోగులకు సంబంధించి వేల కోట్ల బిల్లులు పెండింగ్ లో పెట్టింది. తెలంగాణ ఏర్పడే నాటికి ఒక్క రూపాయి కూడా బకాయి లేదు. రిటైర్మెంట్ ఏజ్ పెంచటంతో పాటు రిటైరైన ఉద్యోగులకు ఇవ్వాల్సిన బెనిఫిట్స్ ఇవ్వకపోవటంతో రిటైర్డ్ ఉద్యోగులు, పెన్షనర్లు, వారి కుటుంబాలు ఇబ్బంది పడుతున్నాయి. రాష్ట్ర మంత్రివర్గం ఈ సమస్యపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. రిటైర్డ్ ఉద్యోగులు ఆఫీసుల చుట్టూ, సచివాలయం చుట్టూ తిరిగే పరిస్థితి రాకుండా వెంటనే వారికి ఇచ్చే బకాయిల చెల్లింపులకు తగిన చర్యలు చేపట్టాలని నిర్ణయం తీసుకుంది. రెగ్యులర్ ఉద్యోగులకు సంబంధించి రూ.6,200 కోట్లు, రిటైర్డ్ ఉద్యోగులకు ఇవ్వాల్సినవి రూ.8 వేల కోట్లు పెండింగ్ లో ఉన్నాయి.

## రాష్ట్రపతి నిలయంలో అగ్ని భద్రత అవగాహన



సికింద్రాబాద్, 23 ఏప్రిల్ 2026: బొల్లారం, సికింద్రాబాద్ లోని రాష్ట్రపతి నిలయం లో సుమారు 10 విద్యాసంస్థల నుండి వచ్చిన 500 మంది విద్యార్థులు, రాష్ట్రపతి నిలయం సిబ్బంది, కార్మికులు మరియు భద్రతా సిబ్బందికి అగ్ని భద్రతా చర్యలపై అవగాహన మరియు అత్యవసర పరిస్థితుల్లో సిద్ధత పెంపొందించేందుకు అగ్ని భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది.ఈ అవగాహన కార్యక్రమం CISF - Fire Service Training Institute (FSTI) మరియు Telangana Disaster Response and Fire Services సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించబడింది. కార్యక్రమానికి రాష్ట్రపతి నిలయం మేనేజర్ స్వాగత ప్రసంగంతో శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఫైర్ సర్వీస్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ కమాండెంట్ శ్రీ జయదీప్ చౌదరి గారు, సికింద్రాబాద్ అసిస్టెంట్ డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ శ్రీ ప్రభాకర్ రెడ్డి గారు హాజరయ్యారు.శ్రీ జయదీప్ చౌదరి గారు ప్రాథమిక అగ్ని భద్రతా చర్యలు, ఎవాక్యుయేషన్ డ్రిల్స్ విధానం, అత్యవసర ప్రతిస్పందన విధానాల ప్రాముఖ్యతపై వివరంగా అవగాహన కల్పించారు. శ్రీ ప్రభాకర్ రెడ్డి గారు అగ్ని ప్రమాదాలకు కారణమయ్యే మూలాలు, అగ్ని భద్రత, మరియు రక్షణ చర్యలను వాస్తవ సంఘటనల ఆధారంగా వివరించారు. భద్రతా రంగ నిపుణులు కూడా పాల్గొని తమ విలువైన సూచనలు అందించారు.ఈ సెషన్ల అనంతరం CISF--FSTI మరియు తెలంగాణ రాష్ట్ర అగ్నిమాపక శాఖ బృందాలచే ప్రత్యక్ష ప్రదర్శనలు (లైవ్ డెమోన్) మరియు మాక్ డ్రిల్‌లు నిర్వహించబడ్డాయి. పాల్గొన్న వారికి ఫైర్ ఎక్స్టింగ్విషర్లు, ఫైర్ హైడ్రెంట్లు సరిగ్గా ఉపయోగించే విధానం మరియు అత్యవసర పరిస్థితుల్లో ఎవాక్యుయేషన్ విధానాలపై ప్రాయోగిక శిక్షణ అందించబడింది.

## రెండోరోజూ కొనసాగిన ఆర్టీసీ సమ్మె

➢ మొదటి పేజి తరువాయి

చూస్తున్నది. అయినప్పటికీ ఆర్టీసీ కార్మికులు తెల్లవారుజాము నుంచే బస్సుల వద్దకు చేరి ఒక్క బస్సును కూడా కదలనీయలేదు. పోలీసులు బలవంతంగా ఆర్టీసీ కార్మికులను అరెస్ట్ చేసినా ఉద్యమాన్ని కొనసాగిస్తున్నారు. బస్సులు లేకపోవడంతో ప్రైవేట్ వాహనాలను ఆశ్రయిస్తున్న ప్రజలను ఇష్టారాజ్యంగా దోచుకుంటున్నారు. తప్పనిసరి పరిస్థితుల్లో ప్రయాణికులు అధిక ధరలు చెల్లించ ప్రయాణించాల్సిన దుస్థితి నెలకొంది. మెదక్ ఆర్టీసీ డిపో నుంచి ఈరోజు తెల్లవారుజామున బస్సులు నడిపేందుకు ఆర్టీసీ అధికారులు ప్రయత్నం చేయగా కార్మికులు అడ్డుకోవడంతో పోలీసులు వారిని అరెస్టు చేశారు. గురువారం తెల్లవారుజామున ఆర్టీసీ అధికారులు పోలీసు బందోబస్తు మధ్య బస్సులు నడిపేందుకు డిపో నుంచి బస్టాండ్ వరకు బస్సులు తీసుకురాగా కార్మికులు సమాచారం తెలుసుకొని భారీ సంఖ్యలో చేరుకొని అడ్డుకున్నారు. ఆర్టీసీ బస్సులను అడ్డుకోవడంతో పోలీసులు కార్మికులను బలవంతంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో 9డిపోల్లో 600 వందల బస్సులు నిలిచి పోయాయి. ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా సమ్మె కొనసాగుతున్నది. కామరెడ్డి జిల్లాలో ఆర్టీసీ కార్మికుల టెంట్‌ను పోలీసులు తొలగించడంతో వివాదం చోటు చేసుకుంది. ఆదిలాబాద్ జిల్లావ్యాప్తంగా రెండో రోజు బస్సులు డిపోలకే పరిమితమయ్యాయి. సిద్దిపేట జిల్లాలోని సిద్దిపేట, హుస్నాబాద్, దుబ్బాక, గజ్వేల్ డిపోల ఎదుట ఆర్టీసీ కార్మికులు డిపోల ఎదుట ధర్నా చేపట్టారు. నల్లగొండ, సూర్యాపేట జిల్లాలో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులతో బస్సులు నడుపాలని చూడగా ఆర్టీసీ కార్మికులు అడ్డుకున్నారు. మహబూబా బాద్ జిల్లాలో ఆర్టీసీ కార్మికులపై పోలీసుల అత్యుత్సాహం ప్రదర్శించారు. రెండో రోజు సమ్మె కొనసాగు తుండగా తొర్రూరు డిపో వద్ద భారీగా పోలీసు బలగాలను మోహరించారు. విధులకు రాని 21 మంది కార్మికులపై కేసు నమోదు చేశారు. సమ్మెలో పాల్గొనేందుకు డిపో వద్దకు వస్తున్న కార్మికులను పోలీసులు అరెస్టు చేశారు. ఆర్టీసీ ఉద్యోగులను అరెస్ట్ చేసి కేసులు నమోదు చేయడంపై ఉద్యోగ సంఘాల నేతలు మండిపడుతున్నారు. తక్షణమే వారిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## రెండు రాష్ట్రాల్లో ముగిసిన పోలింగ్

➢ మొదటి పేజి తరువాయి

అత్యధికంగా 93.12శాతం పోలింగ్ నమోదైనట్లు వెల్లడించారు. సాయంత్రం 6గంటలతో పోలింగ్ సమయం ముగియగా.. ఇప్పటికే క్యూలైన్లలో ఉన్న వారికి ఓటు వేసేందుకు అనుమతించారు. ప్రజలు భారీ సంఖ్యలో పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. తాజా సమాచారం ప్రకారం, తమిళనాడులో సాయంత్రం 5 గంటల వరకు 82.24 శాతం పోలింగ్ నమోదైంది. అదే సమయంలో పశ్చిమ బెంగాల్‌లో 89.93 శాతం పోలింగ్ నమోదు కావడం గమనార్హం. మొత్తం 294 స్థానాలు ఉండగా తొలి విడతలో 152 సీట్లకు ఎన్నికలు జరిగాయి. తమిళనాడులోని మొత్తం 234 అసెంబ్లీ స్థానాలకు ఒకే దశలో పోలింగ్ జరిగింది. ఎన్నికల అధికారులు పోలింగ్ పక్రియను సజావుగా నిర్వహించారు. రెండు రాష్ట్రాల్లోని ఓట్ల లెక్కింపు, ఫలితాల ప్రకటన మే 4 సోమవారం వెల్లడిస్తారు. ఆయా రాష్ట్రాల్లో నమోదైన పోలింగ్ శాతాన్ని ఖచ్చితంగా ఇసి వెల్లడించనుంది. తమిళనాట మొత్తం 234 స్థానాలు, పశ్చిమ బెంగాల్‌లో తొలివిడతలో భాగంగా 152 స్థానాలకు పోలింగ్ జరుగుతున్న విషయం తెలిసిందే. ఈ ఉదయం 7గంటలకే ప్రారంభమైన పోలింగ్ ప్రారంభం కాగా.. ఎండను సైతం లెక్క చేయకుండా భారీ సంఖ్యలో ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చి తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. తొలి గంటల్లోనే పలువురు ప్రముఖులు పోలింగ్ కేంద్రాలకు వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

## బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో భాజపాదే విజయం

చేశారు. మే 4న ఎన్నికల ఫలితాలు వెలువడ్డాక రాష్ట్రమంతా మిఠాయిలు పంచుతామని పేర్కొన్నారు. పశ్చిమ బెంగాల్‌లోని నదియాలో జరిగిన ఎన్నికల ప్రచారంలో ప్రధాని నరేంద్ర మోదీ పాల్గొన్నారు. గతంలో మనం చూసుకుంటే భారీగా ఓటింగ్ జరిగిన ప్రాంతాల్లో భాజపా ఘన విజయం సాధించింది. బెంగాల్‌లో కూడా మే 4న భాజపా చరిత్ర సృష్టించనుంది. ఆ తర్వాత రాష్ట్రమంతా మిఠాయిలు పంచి వేడుక చేసుకుందాం. దాంతో పాటు ఝాల్‌ముఢీ కూడా పంచుతాం. ఈ మధ్యే నేను విన్నాను. ఝాల్‌ముఢీ కొందరికి షాక్ కొట్టించింది. అది నేను తింటే మంట మాత్రం టీఎంసీకి తగిలిందని వ్యంగ్యాస్త్రాలు గుప్పించారు. అయిదు దశాబ్దాలుగా రాజకీయాల్లో ఉన్నానని, ఈ ఎన్నికల్లో మాత్రమే హింస తక్కువగా జరిగిందని పేర్కొన్నారు. ఎన్నికలు ఇంత ప్రశాంతమైన వాతావరణంలో కొనసాగడం కీలకమైన పరిణామం అన్నారు. పశ్చిబెంగాల్ లో అధికారంలో ఉన్న తృణమూల్ కాంగ్రెస్ కి ఝుల్మురి భయంకరమైన షాక్ ఇచ్చిందని ప్రధాని మోడీ అన్నారు. టిఎంసి చొరబాటుదారులకు ఆశ్రయం కల్పించడం, మహా జంగల్ రాజ్ ను పోత్సహిస్తోందని మోడీ ఆరోపించారు. బెంగాల్ లో బిజెపి అధికారంలోకి వస్తే మతువా, నమశూద్ర వర్గాలకు ఆశ్రయం కల్పిస్తామని మోడీ  కృష్ణానగర్లో జరిగిన ఎన్నికల ర్యాలీలో హామీనిచచ్చారు.. ఈ ర్యాలీలో మోడీ ప్రసంగించారు. 'మీరు బిజెపి- ఎన్డిఎ విజయ పతాకాన్ని ఎగురవేయాలి. మే 4న బెంగాల్లో బిజెపి విజయోత్సవాలు జరుగుతాయి. ఈ సందర్భంగా స్వీట్లు పంపిణీ చేస్తారు. ఝుల్మురిని కూడా అందజేస్తారు. ఝుల్మురి కొంతమందికి పిడుగులాంటి షాక్ ఇచ్చింది. నేను ఝుల్మురి తిన్నాను. కానీ ఆ ఝల్ (మసాలా) టిఎంసిని తాకింది' అని అన్నారు. బెంగాల్ ప్రజలు టిఎంసి పాలనను వ్యతిరేకిస్తున్నారు. 15 ఏళ్ల క్రితం కమ్యూనిస్టులను వ్యతిరేకించారు. ఇప్పుడు టిఎంసి జంగిల్ రాజ్ కి వ్యతిరేకంగా నిలబడ్డారు. దీనికి అణచివేతదారులు, అవినీతిపరులే జవాబుదారీగా ఉంటారు. మా మంత్రం సబ్కా సాథ్, సబ్కా వికాస్ అని మీకు తెలుసు. మే 4వ తేదీ తర్వాత పశ్చిమ బెంగాల్లో సుపరిపాలనకు కొత్త హామీ ప్రారంభం కానుందని అన్నారు. మతువా సమాజం, నమశ్రూద సమాజం, శరణార్థి కుటుంబాలు టిఎంసికి భయపడాల్సిన పనిలేదు. మీకు ఎవరు హానీ చేయలేరు. ఆశ్రయం, గౌరవం కోరుతూ భారతదేశానికి వచ్చిన వారందరికీ తాను అండగా నిలుస్తారని మోడీ హామీనిచ్చారు. బెంగాల్లో ఏర్పడే బిజెపి ప్రభుత్వం సిఎఎ కింద పౌరసత్వం మంజూరు చేసే పక్రియను వేగవంతం చేస్తోందని మోడీ అన్నారు. దేశంలోని ప్రతి భారత పౌరుడికి దక్కాల్సిన ప్రతి హక్కు, ప్రయోజనం మీకు లభిస్తుందని మోడీ హామీనిచ్చారు. నేడు బెంగాల్లో మొదటి దశ ఎన్నికలు జరుగుతున్నాయి. నేడు తమిళనాడులో కూడా జరుగుతున్నాయి. ఓటర్లందరికీ శుభాకాంక్షలు. ఈసారి ప్రతి ఒక్కరూ కొత్త ఓటింగ్ రికార్డులు సృష్టించాలని మోడీ ఓటర్లను కోరారు. బెంగాల్ లో గత 50 ఏళ్లలో హింసను కనిష్ట స్థాయికి పరిమితం చేసిన మొదటి ఎన్నిక ఇదే అని మోడీ చెప్పారు. లేకపోతే, ఇక్కడ ప్రతి వారం ఎవరో ఒకరిని ఉరితీయడం, దానిని ఆ తర్వాత ఆత్మహత్యగా చిత్రీకరించడం చేసేవారు. ఒకరకమైన గూండాల పాలన ప్రబలింది.

## బెంగాల్లో ఇక అధికారం బిజెపిదే

➢ మొదటి పేజి తరువాయి

పూర్తి మెజార్టీతో ఏర్పాటవుతుంది.  రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ, భద్రతకు చొరబాటుదారులు హాని కలిగిస్తున్నారు. బెంగాల్ యువత ఉద్యోగాలు, పేదల రేషన్‌ను దోపిడీ చేయడంతో పాటు దేశ భద్రతను దెబ్బతీసేందుకు కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. ఏప్రిల్ 29న (రెండో విడత ఎన్నికల్లో) కమలం గుర్తుపై ఓటేయండి. ఇది మీరు కేవలం ఎవరో ఒకరిని ఎమ్మెల్యేని చేసేందుకో, భాజపా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికో కాదు.. చొరబాటుదారుల నుంచి బెంగాల్‌కు విముక్తి కల్పించడానికి. ఎన్నికల ఫలితాలు వెలువడ్డాక బెంగాల్‌లోకి ఎవరూ చొరబడలేరు. ఇప్పటికే అక్రమ వలసదారులను భాజపా బయటకు పంపిస్తోందని అన్నారు. మరోవైపు, బెంగాల్‌లో జరుగుతున్న తొలి విడత ఎన్నికల్లో భారీగా పోలింగ్ నమోదైంది. మధ్యాహ్నం 3గంటల సమయానికి 78.77శాతం పోలింగ్ నమోదైనట్లు అధికారులు వెల్లడించారు. మొత్తం 16 జిల్లాల పరిధిలోని 152 నియోజకవర్గాల్లో ఈ రోజు ఉదయం 7గంటలకు పోలింగ్ మొదలైన విషయం తెలిసిందే. చివరి వార్తలు అందేసరికి బెంగాల్లో 79శాతం ఓటింగ్ నమోదైనట్లు తెలుస్తోంది.

## 2029 నుంచే మహిళా బిల్లు

➢ మొదటి పేజి తరువాయి

చెప్పారు. మూడు దశాబ్దాలుగా మహిళా రిజర్వేషన్ ఉండాలని అంటూనే.. 2014కి ముందు ఉన్న ప్రభుత్వాలు దీనిని అమలు చేయకుండా సాకులు చెప్పాయని విమర్శించారు. ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని వర్గాలతో చర్చించి, అత్యధిక మెజారిటీతో మహిళా రిజర్వేషన్ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిందన్నారు. మహిళలు పార్లమెంట్‌కు విచ్చేసి గ్యాలరీలో కూర్చుని ఎదురు చూశారని తెలిపారు. 84 ఓట్ల తేడాతో బిల్లును కాంగ్రెస్ పార్టీ దాని మిత్రపక్షాలు, ఇతర ప్రతిపక్ష పార్టీలు కలిసి ఓడించాయని ఆరోపించారు. పెద్ద ఎత్తున మహిళా సాధికారత సాధించాలనే ఉద్దేశంతో బిల్లును ప్రవేశపెట్టామని.. బిల్లును వ్యతిరేకించిన పార్టీల వైఖరిని ఎండగట్టాలని ప్రజలకు పిలుపునిచ్చారు. 25 ఏళ్లుగా 33 శాతం పదవులను మహిళలకు కేటాయించిన పార్టీ బీజేపీ అని చెప్పుకొచ్చారు. దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందని కొన్ని పార్టీలు ప్రచారం చేసి బిల్లును తాత్కాలికంగా ఓడించాయని కేంద్ర మంత్రి విమర్శించారు. రాబోయే రోజుల్లో ప్రధాని మోదీ నాయకత్వం లో ఎన్డీయే ప్రభుత్వం ఈ బిల్లును ముందుకు తీసుకెళ్తుందని స్పష్టం చేశారు. లోక్‌సభ స్థానాల పెంపుతో దక్షిణాది రాష్ట్రాల వాటా పెరుగుతుందని తెలిపారు. పార్లమెంట్‌లో కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఇదే విషయాన్ని వెల్లడించినప్పటికీ ప్రతిపక్షాలు అబద్దాలు ప్రచారం చేస్తున్నాయని విమర్శించారు. మహిళల్లో రాజకీయ చైతన్యం రావాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ నిర్ణయాల్లో మహిళలు భాగస్వామ్యం కావాలని ఆయన అభిప్రాయపడ్డారు. కొన్ని పార్టీలలో కుటుంబ సభ్యులకే ప్రాధాన్యం ఇస్తూ.. సాధారణ మహిళలకు అవకాశాలు ఇవ్వడంలేదని ఆరోపించారు. 2029 ఎన్నికల్లోనే మహిళా రిజర్వేషన్ బిల్లు అమలు జరిగేలా ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో అందరం కలిసి నడుద్దామని భూపతిరాజు శ్రీనివాస వర్మ పిలుపునిచ్చారు. కాంగ్రెస్, దాని మిత్రపక్షాలు ఇటీవల మహిళా బిల్లును అడ్డుకున్నాయని, కానీ.. మహిళా హక్కులను అవి కాలరాయలేవని శ్రీనివాసవర్మ అన్నారు. దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగు తుందంటూ విపక్షాలు ఇటీవల పార్లమెంటులో మహిళా బిల్లును అడ్డుకోవడాన్ని ఖండించారు.  రానున్న రోజుల్లో ప్రధాని మోదీ హయాంలోనే మరోసారి బిల్లును ప్రవేశపెట్టి మహిళలకు న్యాయం జరిగేలా చూస్తామన్నారు. 2029 ఎన్నికల్లోనే మహిళా రిజర్వేషన్ అమలు చేయాలనే సదుద్దేశంతో ఇటీవల బిల్లు ప్రవేశపెట్టాం. కానీ.. పాలనలో మహిళల భాగస్వామ్యాన్ని ప్రతిపక్షాలు కుట్రపూరితంగా వ్యతిరేకించాయి. ఈ పార్టీల నిజ స్వరూపాన్ని ప్రజలకు తెలియజెప్పేలా.. ముఖ్యంగా మహిళా లోకానికి తెలిసేలా దేశవ్యాప్తంగా జన ఆక్రోశ ర్యాలీలు, సభలు నిర్వహించనున్నాం. మహిళా రిజర్వేషన్ విషయంలో ఎన్డీయే కూటమికి చిత్తశుద్ధి ఉందని తెలిపారు.

## నేటినుంచి స్కూళ్లకు వేసవి సెలవులు

### తిరిగి జూన్ 12న పాఠశాలలు ప్రారంభం

### ఆర్టీసీ సమ్మెతో గ్రామాలకు వెళ్లలేని పరిస్థితి

హైదరాబాద్,ఏప్రిల్23 తెలంగాణలోని పాఠశాల విద్యార్థులకు వేసవి సెలవుల సందడి మొదలైంది. పెరుగుతున్న ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకుని విద్యాశాఖ కీలక నిర్ణయం తీసుకుంది. గురువారం 23తో ప్రస్తుత విద్యా సంవత్సరం అధికారికంగా ముగిసింది. శుక్రవారం నుంచి రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు వేసవి విరామం ప్రారంభం కానుంది. ప్రభుత్వ క్యాలెండర్ ప్రకారం, ఏప్రిల్ 24 నుంచి జూన్ 11 వరకు సెలవులు కొనసాగుతాయి. దాదాపు 50 రోజుల సుదీర్ఘ విరామం తర్వాత, జూన్ 12న పాఠశాలలు తిరిగి ప్రారంభమవుతాయి. సాధారణంగా ఏప్రిల్ నెలాఖరు వరకు తరగతులు నిర్వహించేవారు, కానీ ఈసారి ఎండలు తీవ్రమవుతుండటంతో విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ముందస్తుగానే సెలవులు ప్రకటించారు. విద్యా సంవత్సరం చివరి రోజైన గురువారంతో తరగతులు ముగియనుండటంతో, స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టరేట్ ఒక ముఖ్యమైన ఆదేశాన్ని జారీ చేసింది. అన్ని ప్రభుత్వ స్కూళ్లు, మోడల్ స్కూళ్లు , కేజీబీవీలలో 'తల్లిదండ్రుల-ఉపాధ్యాయుల సమావేశం' నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశాల్లో విద్యార్థుల ప్రగతి నివేదికలను అందజేయడమే కాకుండా.. వేసవి కాలాన్ని ఎలా సద్వినియోగం చేసుకోవాలో చర్చించారు. వరుస పరీక్షల ఒత్తిడి తర్వాత విద్యార్థులకు ఈ 50 రోజుల సెలవులు గొప్ప ఉపశమనాన్ని ఇస్తాయి. అయితే ఎండలు ఎక్కువగా ఉన్నందున, పిల్లలు బయట తిరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని డాక్టర్లు సూచిస్తున్నారు. మొత్తానికి సందడి, కేరింతల మధ్య పిల్లల వేసవి విడిది రేపటి నుంచే ప్రారంభం కాబోతోంది. అయితే ఆర్టీసీ సమ్మెతో గ్రామాలకు వెళ్లాలనుకున్న వారికి తీవ్రనిరాశ ఎదురయ్యింది.

# భద్రకాళి చెరువు పూడిక మట్టి తరలింపు సాఫీగా సాగాలి


- ప్రభుత్వ స్థలాలకు మట్టి తరలింపులో వాహనాల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలి
- జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి



**హనుమకొండ ప్రతినిధి,23 ఏప్రిల్,తరంగాలు** :భద్రకాళి చెరువు పూడికతీత పనులను వేగవంతం చేసి, మట్టి తరలింపు ప్రక్రియను సాఫీగా నిర్వహిస్తూ మే 15 నాటికి పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి ఆదేశించారు.గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో భద్రకాళి చెరువు పూడిక మట్టి తరలింపు పై సంబంధిత శాఖల అధికారులు, కాంట్రాక్టర్‌తో కలిసి కమిటీ సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చెరువు నుండి మట్టి డంపింగ్ ప్రాంతాల వరకు వాహనాల రాకపోకలు, ట్రాఫిక్ నిర్వహణ, రోడ్డు పరిస్థితులు తదితర అంశాలపై సాగునీటి పారుదల, పోలీస్, రెవెన్యూ, మున్సిపల్, కుడా అధికారులతో కలెక్టర్ సమగ్రంగా చర్చించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భద్రకాళి చెరువు పూడిక మట్టిని రెడ్డిపురం, పలివేల్పుల, మామునూరు ప్రాంతాల్లోని ప్రభుత్వ భూముల్లో డంపింగ్ చేయాలని సూచించారు. మట్టి తరలింపులో ఎటువంటి అవరోధాలు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వాహనాల రాకపోకలు సాఫీగా సాగేందుకు ట్రాఫిక్ సమస్యలు ఉన్న ప్రాంతాల్లో పోలీస్ శాఖ సమన్వయంతో చర్యలు తీసుకోవాలని సూచించారు. మట్టి తరలింపు సమయంలో అధికారులు నిరంతర పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు.ఇటుక బట్టీల యజమానుల నుండి మట్టి కోసం వచ్చిన దరఖాస్తులను పరిశీలిస్తామని, గతంలో అనుసరించిన విధానానికి అనుగుణంగా అవసరమైన మట్టికి డీడీలు చెల్లించి తీసుకెళ్లేందుకు అనుమతులు ఇవ్వాలని అధికారులకు సూచించారు.భద్రకాళి చెరువు ఇన్‌ఫ్లో, ఔట్‌ఫ్లో రెగ్యులేటరీ పనులను వర్షాకాలానికి ముందే పూర్తి చేయాలని, పూడిక మట్టి తరలింపు ప్రక్రియలో ఎక్కడా ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశంలో పాల్గొని సమర్థ నిర్వహణకు పలు సూచనలు చేశారు.ఈ సమావేశంలో హనుమకొండ, వరంగల్ జిల్లాల అదనపు కలెక్టర్లు ఎన్. రవి, వై.వి.గణేష్, హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, సాగునీటి పారుదల సీఈ సుధీర్,ఎస్ఈ రాంప్రసాద్, ట్రాఫిక్ ఏసీపీ సత్యనారాయణ,కుడా సీపీవో అజిత్ రెడ్డి, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ వెంకన్న, సాగునీటి పారుదల శాఖ ఈఈ కిరణ్ కుమార్, డీఈఈ మధుసూదన్ రెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు.

# డ్రైవర్ శంకర్ ఆత్మహత్య ప్రయత్నంకు రాష్ట్ర ప్రభుత్వనిదే బాధ్యత

**తొర్రూర్ ఏప్రిల్ 23 తరంగాలు**



తమ న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం రాష్ట్రంలోని తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా ఆర్టీసీ కార్మికులు చేస్తున్న నిరవధిక సమ్మెకు రాష్ట్ర ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాలని ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి రవి ఒక ప్రకటనలో తెలిపారు.. వరంగల్ జిల్లా నర్సంపేట ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ ఈరోజు బస్సు స్టాండ్ లో ఆత్మహత్యాయత్నానికి రాష్ట్ర ప్రభుత్వాందే పూర్తి బాధ్యత అని ఆయన అన్నారు. 41 రోజుల క్రితం సమ్మె నోటీస్ అందించిన రాష్ట్ర ప్రభుత్వం స్పందించి చర్చలు జరిపి సమస్యలు పరిష్కరించకపోవడం బాధ్యతా రాహిత్యమన్నారు. రాష్ట్ర రవాణా శాఖ మంత్రి ఎవరితో చర్చలు జరపాలని బాధ్యత రాహిత్యంగా వ్యాఖ్యానం సరికాదు.పైగా ఈరోజు రాష్ట్రమంతా బలవంతంగా బస్సులు నడిపించడంతో మనస్థాపానికి గురైన శంకర్ గౌడ్ ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడని ఆయన విచారాన్ని వ్యక్తం చేశారు. అధికారుల కమిటీ వేశామని అది నాలుగు వారాలలో పరిష్కారాలు చూపిస్తుందని అప్పటిదాకా సమ్మె వద్దని చెప్పటం రాష్ట్ర ప్రభుత్వపు నిర్లక్ష్య ధోరణి తెలియజేస్తుందని అన్నారు. నిన్నటి వరకు ఆర్టిజన్ కార్మికులు చేసిన సమ్మె నేడు ఆర్టీసీ కార్మికులు చేస్తున్న సమ్మె చేస్తున్నారంటే రాష్ట్ర ప్రభుత్వ లోప భూయిష్ట పరిపాలనను బయటపెడుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి యుద్ధ ప్రాతిపదికల ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కరించి ప్రజల ప్రయాణ కష్టాలను తీర్చాలని ఆయన ప్రకటనలో తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తే ఆర్టీసీ కార్మికులతో పాటు ఇతర రంగాల కార్మికులు ప్రజలు కూడా ఈ ఉద్యమంలో భాగస్వాములు అవుతారని ఆయన తెలియజేశారు. కార్మికులు ఐక్యంగా సంఘటితంగా పోరాడాలే తప్ప ఆత్మహత్య యత్నం సరికాదని రవి కార్మికులకు సూచించారు.

# గర్భిణీలు, బాలింతలు ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి





- హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి

**హనుమకొండ ప్రతినిధి,23 ఏప్రిల్, తరంగాలు** :గర్భిణీలు, బాలింతలు తమ ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూ పౌష్టికాహారం తీసుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి సూచించారు.గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాలులో ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా నిర్వహిస్తున్న సంక్షేమ పథకాల వారోత్సవాల సందర్భంగా జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పోషణ్ పక్వాడ ముగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా గర్భిణీలకు సామూహిక సీమంతం కార్యక్రమం,చిన్నారులకు అన్నప్రాసన, అక్షరాభ్యాసం, గ్రాడ్యుయేషన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గర్భధారణ ప్రారంభం నుండి పిల్లలకు రెండేళ్ల వయస్సు వచ్చే వరకు తల్లి ఆరోగ్యం అత్యంత కీలకమని పేర్కొన్నారు. ఈ కాలంలో గర్భిణీలు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా రక్తహీనత వంటి సమస్యలను నివారించవచ్చని తెలిపారు. సరైన ఆహారం తీసుకోకపోతే అనారోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉందని హెచ్చరించారు. మానసిక ఒత్తిడికి లోనుకాకుండా ఆరోగ్యంపై దృష్టి సారించాలని సూచించారు.అంగన్వాడీ కేంద్రాలకు చెందిన చిన్నారులకు చిన్న వయస్సులోనే గ్రాడ్యుయేషన్ డే వేడుకలు నిర్వహించడం అభినందనీయమని కలెక్టర్ అన్నారు.అనంతరం జిల్లా కలెక్టర్ చిన్నారులకు అన్నప్రాసన, అక్షరాభ్యాసం కార్యక్రమాలు నిర్వహించగా, గర్భిణీలకు సీమంతం నిర్వహించి అవసరమైన వస్తువులను అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారి విశ్వజ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు అందిస్తున్న వివిధ సేవల గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో జీసీడీఓ సునీత, పోషణ్ అభియాన్ జిల్లా కోఆర్డినేటర్ సుమలత, ఆయుష్ జిల్లా ఇంచార్జ్ డాక్టర్ మహేందర్ కుమార్, డీపీఎం డాక్టర్ భాను ప్రకాష్, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రుబీనా, డెమో అశోక్ రెడ్డి, మెప్మా డీఎంసీ రజిత రాణి, ఎఫ్ఆర్ఓ రవికృష్ణ, అంగన్వాడీ సూపర్వైజర్లు, టీచర్లు, గర్భిణీలు, చిన్నారులు మరియు వారి తల్లులు పాల్గొన్నారు.



# హై కోర్టు తీర్పు రేవంత్ సర్కారుకు చెంప పెట్టు

- మాజీ ఎమ్మెల్యే అరూరి



**వర్ధన్నపేట ప్రతినిధి, ఏప్రిల్ 22,తరంగాలు** : హైకోర్టు కాళేశ్వరం ప్రాజెక్టు పై ఇచ్చిన తీర్పు రాష్ట్ర ప్రభుత్వానికి,రేవంత్ రెడ్డి క్యాబినెట్కు చెంపపెట్టు అని వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే అరూరి అన్నారు.వర్ధన్నపేట మండల కేంద్రంలోని ఎంఎంఆర్ ఫంక్షన్ హాల్ లో మాజీ శాసనసభ్యులు ఆరూరి రమేష్ మీడియా సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాళేశ్వరం ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ అని దీని ద్వారా లక్షల ఎకరాల ఆయకట్టుకు నీరు అందించి తెలంగాణ రాష్ట్రంలో ఉత్పత్తిలను పెంచింది కేసీఆర్ అని లక్షల ఎకరాల భూములకు సాగు నీరు అందించిన అపర భగీరథుడు కేసీఆర్ అని,అలాంటి పెద్ద ప్రాజెక్టులో రెండు పిల్లర్లు కులి నంత మాత్రాన కావాలని ప్రాజెక్టులో నీరు నింపక ఇసుక మాఫీను ప్రోత్సహిస్తుంది కాంగ్రెస్ ప్రభుత్వం,రేవంత్ అని అన్నారు.కెసిఆర్ తొమ్మిదిన్నర సంవత్సరాల కాలంలో సబ్బండ వర్గాలను ఆదుకున్న మహాత్ములని ఆ రోజుల్లో రైతుబంధు రైతుభీమా,సకాలంలో ఎరువులు,నాణ్యమైన విద్యుత్తు,వేసవిలో సైతం కాళేశ్వరం ద్వారా చెరువులను నింపిన రైతు బిడ్డ కేసీఆర్ అని అభివర్ణించాడు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు తూల్ల కుమారస్వామి,పట్టణ అధ్యక్షులు గోధుమల మధుసూదన్,మాజీ చైర్మన్‌వనం.రెడ్డి,కౌన్సిలర్లు గుజ్జ వీరన్న,తిరుపతి సురేష్,బానోత్ నవీన్,తుమ్మలశ్రీధర్, మాజీ కౌన్సిలర్ తుమ్మల రవీందర్,పూజారి రఘు, మాజీ ప్రధాన కార్యదర్శి కొండేటి శ్రీనివాస్,కొండేటి.సంపత్,కంజార్ల.రవీందర్,మార్థ.సారంగపాణి,వేరేష్,ముత్యాలు,గుడ్ల.సుభాష్,కొండేటి సాయి మో,వారు పాల్గొన్నారు.

# టీపీటీఫ్ రాష్ట్ర విద్యా సదస్సుకు ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో తరలిరావాలి

- తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ కేసముద్రం మండల శాఖ అధ్యక్షులు గుండు సురేందర్ పిలుపు
- టిపిటిఎఫ్ రాష్ట్ర విద్యా సదస్సు వాల్ పోస్టర్, కరపత్రిక ఆవిష్కరణ
- ఉపాధ్యాయులు సమకాలీన అంశాలపై అవగాహన పెంచుకోవాలి
- ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకునే పూర్తి బాధ్యత ఉపాధ్యాయులదే
- వృత్తి నైపుణ్యాన్ని పెంచుకోవడంలో నిత్య విద్యార్థులు కావాలి




**కేసముద్రం, మహబూబాబాద్ జిల్లా,ప్రతినిధి, ఏప్రిల్.23, తరంగాలు**:తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ విద్యను బలోపేతం చేయడం,పాఠశాలల, ఉపాధ్యాయుల సమస్యలకు పరిష్కారమే లక్ష్యంగా తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 30 ఏప్రిల్ 2026, ఉదయం 10 గంటలకు, సుందరయ్య విజ్ఞాన కేంద్రం, బాగ్ లింగంపల్లి, హైదరాబాద్ లో జరిగే రాష్ట్ర విద్యా సదస్సుకు ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ కేసముద్రం మండల శాఖ అధ్యక్షులు గుండు సురేందర్,పిలుపునిచ్చారు. గురువారం కేసముద్రం విలేజ్ ఉన్నత పాఠశాలలో అధ్యక్షులు గుండు సురేందర్ నేతృత్వంలో టిపిటిఎఫ్ రాష్ట్ర విద్యా సదస్సు గోడపత్రిక మరియు కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మండల శాఖ అధ్యక్షులు గుండు సురేందర్ మాట్లాడుతూ ఈ సదస్సులో
ప్రస్తుత విద్యా పరిస్థితులు -- భవిష్యత్ దిశ అనే అంశం పై డా. జె. గోవింద్ నికోలస్, ఐఏఎస్ జాతీయ విద్యా విధానం -- సమాజంపై ప్రభావం అనే అంశంపై ప్రొ. ఎం. కొదండరాం ,బడ్జెట్, నిధుల కేటాయింపు -- ప్రభుత్వ బాధ్యత అనే అంశంపై ప్రొ. జి. హరగోపాల్,తెలంగాణలో అమలవుతున్న విద్యా విధానాలు -- వాస్తవ పరిస్థితులు అనే అంశంపైప్రొ. చింతకండి కాశీం, విద్యార్థుల హక్కులు -- ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణ అనే అంశంపై కె. శ్రీనివాస్ లు విశ్లేషణాత్మక అవగాహనను కల్పిస్తారని ఆయన వివరించారు. అంతేకాకుండా ప్రధాన సమస్యలైన ప్రభుత్వ పాఠశాలల మూసివేత మరియు విలీనాలు, ఉపాధ్యాయుల ఖాళీల భర్తీ లో ఆలస్యం, విద్యా రంగానికి తక్కువ బడ్జెట్ కేటాయింపు, ప్రైవేటీకరణ వల్ల ప్రభుత్వ విద్యపై ప్రభావం, గ్రామీణ ప్రాంతాల్లో విద్యా నాణ్యత తగ్గడం, విద్యార్థుల హాజరు తగ్గిపోవడం మొదలగు అంశాలపై చర్చిస్తారని వివరించారు. కావున ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో హాజరై సమకాలీన అంశాలపై, వృత్తి నైపుణ్యాన్ని పెంచుకోవడంపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా శాఖ ఉపాధ్యక్షులు చీకటి వెంకట్రాం నర్సయ్య, మండల శాఖ కార్యదర్శి వీసం నర్సయ్య, అప్పాల నాగరాజు, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజశేఖర్, ఉపాధ్యాయులు, రమేష్, శ్రీనివాస్, సౌరం సుధాకర్, శిరీష, నాగమణి, లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు

# మున్సిపాలిటీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తావాజిదా జహీర్

**కల్వకుర్తి ఏప్రిల్ 23 తరంగాలు ప్రతినిధి**

కల్వకుర్తి మున్సిపాలిటీలో మహిళా కో-ఆప్షన్ సభ్య పదవికి వాజిదా జహీర్ గురువారం నామినేషన్ దాఖలు చేశారు. కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతుతో ఆమె తన అభ్యర్థిత్వ పత్రాలను సమర్పించారు.ఈసందర్భంగా పలువురు జర్నలిస్టులతో కలిసి మున్సిపల్ కార్యాలయానికి చేరుకున్న వాజిదా బేగం నామినేషన్ ప్రక్రియనుపూర్తిచేశారు.మహిళల అభివృద్ధి, పట్టణ సమస్యల పరిష్కారం, ప్రజా సంక్షేమం కోసం కృషి చేస్తానని ఈ సందర్భంగా వాజిదా బేగం పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆమె విజయం ఖాయమని విశ్వాసం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ప్రింట్ ఽ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు పాల్గొన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన భుక్య ఉమా మురళి నాయక్



**కేసముద్రం, మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి, ఏప్రిల్. 23, తరంగాలు**:కేసముద్రం మండలం ఇంటికన్నె గ్రామానికి చెందిన వర్దేల్లి రాజు-రమ గార్ల కుమారుడు గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వర్దేల్లి రంజిత్ గౌడ్-మహేశ్వరి ల వివాహ వేడుకలు గౌడ ఫంక్షన్ హాల్లో హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు శ్రీమతి భుక్య ఉమా మురళి నాయక్.ఈ కార్యక్రమంలో కేసముద్రం మున్సిపల్ వైస్ చైర్ పర్సన్, కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ అల్లం రమ-నాగేశ్వర్ రావు, అంబటి మహేందర్ రెడ్డి, దన్నసరి గ్రామ మాజీ ఉప్పసర్పంచ్ బానోత్ వెంకన్న,ఇంటికన్నె గ్రామ పార్టీ అధ్యక్షుడు రాజులపాటి మల్లయ్య,కళ్ళెం శ్రీనివాస్ రెడ్డి,శ్రీను,తదితరులు పాల్గొన్నారు.

## కర్తాల్ మండల ప్రజలందరికీ ఎండలలో బయటికి రావద్దని కర్తాల్ మాజీ జెడ్పిటిసి విజ్ఞప్తి:



**కల్వకుర్తి ఏప్రిల్ 23 తరంగాలు ప్రతినిధి**
కడ్తాల్ ప్రజలందరికీ పేరు పేరున నమస్కారాలుకడ్తాల్ మాజీ జెడ్పిటిసి లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు జర్పుల దశరథ్ నాయక్ ఆయన మాట్లాడుతూ గత కొద్దిరోజులుగా విపరీతంగా ఉష్ణోగ్రతలు పెరిగినట్లు చూస్తున్నాంతీవ్రమైన ఎండలు ఉంటున్న సందర్భంలో ప్రజలు అందరూ కూడా తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.ఎండలు దృష్టిలో పెట్టుకుని, ఎండలు అధికంగా ఉండే సమయాలు ఉదయం 11 నుండి మద్యనం 3 గంటల వరకు బయటికి రావద్దని కోరుతున్నాం. ప్రజలందరూ ఉదయం 6 నుండి 10 గంటల వరకు మీ మీ పనులను ముగించుకుని ఇంటివద్దే ఉండడంశ్రేయస్కరమనితప్పని పరిస్థితులలో బయటికి వచ్చినట్లయితే, తల మీద టోపీ, లేదా టవల్, లేదా మరేదైనావస్త్రాలుఉపయోగించడం అవసరం, సురక్షితం కూడా. ఈ విధమైన చర్యలు తీసుకొనట్లైతే, ఎండదెబ్బ (సన్స్ట్రోక్) కు గురి అయ్యే అవకాశం ఉంటుంది. చాలా మంది ఎండదెబ్బతగిలిఅస్వస్థతలకుగుర్తుఅవుతున్నారు.ఈ మధ్యమేమ ంగ్రామాలలో పర్యటించినప్పుడుకూడాఈవిషయాలుమాదృష్టికివచ్చాయి.ఎండదెబ్బకిఎవరుకూడాగురి కావద్దనివారుఅన్నారు.ఉపాధి హామీ కార్మికులకు కూడా పేరుపేరుననవ ంస్కారాలువాస్తవానికి, ఉపాధి హామీ పనులు ఎండకాలంలోనే ఎక్కువ జరుగుతాయి.చాలా పెద్ద ఎత్తున అందరూ పాల్గొంటున్నారు.ఎండలు ఎక్కువ ఉన్నాయికాబట్టి, ఒకవేళమీరు ఎండసమయంలో పనిచేయవలసివ స్తేతగినజాగ్రత్తలుతీసుకోండి.తలకుతలపాగాధరించండి.అదేవిధంగా, ఉపాధి హామీ పనులు జరిగే ప్రదేశాలలో మంచినీటి ఏర్పాటు చేసుకోవాలని ఆ విధంగా అధికారులు ఏర్పాటు చేయాలని ఏది ఏమైనా మీ ఆరోగ్యాలు మీకు ముఖ్యం, నాకు ముఖ్యం. అందువల్ల ఎండలు తీవ్రంగా ఉన్నపుడు పనిలో ఉండకండి. ఒకవేళ ఒక అరగంట లేదా గంట సమయం ఎండలో పనిచేయాల్సి వచ్చిన తగు జాగ్రత్తలు తీసుకోండి. అందుబాటులో మంచి నీళ్లు ఉంచుకోండి. పలు జాగ్రత్తలు కడ్తాల్ మాజీ జెడ్పిటిసి రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు జర్పుల దశరథ్ నాయక్ తెలియజేయడం జరిగింది

## వరి, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే రేవూరు

**సంగెం ఏప్రిల్ 23 తరంగాలు**
గురువారం మండలంలోని కాపులకానిపర్తి ఎఫ్ ఏ సి ఎస్ కార్యాలయం నందు వరి ధాన్యం,మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి, డి సి ఓ మేడం నీరజ కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం మరియు మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకొని మద్దతు ధర పొందాలని అన్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రైతుల సంక్షేమమే లక్ష్యంగా కృషి చేస్తోందని,రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, కొనుగోలు కేంద్రాల్లోనే కనీస మద్దతు ధర క్వింటాల్ కి 2400 రూ లభిస్తుందని అన్నారు.కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని, ఎలాంటి ఇబ్బందులు ఉన్న నా దృష్టికి తీసుకురావాలని అధికారులకు తెలిపారు. రైతుల సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనేక సంక్షేమ కార్యక్రమాలను చేపడుతున్నారని అన్నారు. రైతును రాజు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో రాజకుమార్, ఎంపీడీవో రవీందర్, స్పెషల్ ఆఫీసర్ సోమశేఖర్, బ్యాంక్ సీఈవో రమణాచారి, ఏఈఓ, వివిధ గ్రామాల సర్పంచులు ప్రజాప్రతినిధులు రైతులు తదితరులు పాల్గొన్నారు.



# సైనిక్ స్కూల్ సందర్శించిన కలెక్టర్- సత్య శారద



**తరంగాలు, ఏప్రిల్:23, నర్సంపేట నియోజకవర్గ ప్రతినిధి**
నర్సంపేట నియోజకవర్గం ఖానాపురం మండలంలోని సైనిక్ స్కూల్ ను కలెక్టర్ సత్య శారద సందర్శించారు. ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక లో భాగంగా వెల్ఫేర్ విభాగంలో సైనిక్ పాఠశాల లో జరుగుతున్న తల్లిదండ్రుల- ఉపాధ్యాయ సమావేశానికి జిల్లా కలెక్టర్ సత్య శారద హాజరై సమావేశాన్ని ఉద్దేశించి ప్రసంగిస్తూ జిల్లాలోని పాఠశాలల్లో కంప్లైంట్ బాక్స్ ఏర్పాటు చేసి విద్యార్థులు స్వేచ్ఛగా తమ అభిప్రాయాన్ని పంచుకునే అవకాశాన్ని పారదర్శకంగా కల్పించామని దానివల్ల ఎన్నో పాఠశాలల్లోని సమస్యలను తీర్చగలిగామని తెలిపారు. అదేవిధంగా ప్రతి పాఠశాలకు ఒక స్పెషల్ ఆఫీసర్ ను ఏర్పాటు చేసి ప్రతి వారం పాఠశాలను సందర్శించి విద్యాపరమైన విషయాలను, భోజన సదుపాయాలను, మౌలిక పరమైన అంశాలను క్రోడీకరించి, వాటిపై చర్చించి ఆ సమస్యలకు పరిష్కార మార్గాలను కూడా చూస్తున్నామని తెలియజేశారు. అదేవిధంగా విద్యార్థులు పెద్దలను గౌరవించాలని, మొబైల్స్ కు బానిసగా కాకూడదని, చిన్నచిన్న విషయాలకు కృంగిపోకూడదు అని ప్రతి పాఠశాలలో స్ఫూర్తి కార్యక్రమం ద్వారా మోటివేషన్ క్లాసులు కూడా నిర్వహిస్తున్నామని తెలిపారు. తల్లిదండ్రులు విద్యార్థులకు ఆస్తిపాస్తుల కంటే జ్ఞానాన్ని అందించాలని తద్వారా వారు వ్యక్తిగతంగా రాణించడమే కాకుండా కుటుంబానికి, దేశానికి ఉపయోగపడతారని తెలియజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో తెలుగు పద్యాలు చదివించి వాటి భావాలను తెలపాల్సిందిగా సూచించారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం పలు సాంస్కృతిక కార్యక్రమాల్ని నిర్వహించారు. ప్రతి క్లాసులో అత్యంత ప్రతిభావంతులైన విద్యార్థులకు మరియు వారి తల్లిదండ్రులకు సన్మానం చేశారు. ఈ సమావేశంలో డిబిసిడబ్ల్యూఓ రేణుక, పాఠశాల ప్రిన్సిపల్ గట్ల సురేందర్, వైస్ ప్రిన్సిపల్ అనూష, డైరెక్టర్ దామోదర్ రెడ్డి, సాయిలు మరియు ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని సభను విజయవంతం చేశారు.



## మొక్కజొన్న రైతులకు మద్దతుగా బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే- పెద్ది సుదర్శన్ రెడ్డి




**తరంగాలు, ఏప్రిల్:23, నర్సంపేట నియోజకవర్గ ప్రతినిధి**
మొక్కజొన్న రైతులకు మద్దతుగా నర్సంపేట, దుగ్గొండి, నెక్కొండ వ్యవసాయ మార్కెట్ లలో బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమాల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడుతూ మొక్కజొన్న పంట కొనుగోలు మీద కాంగ్రెస్ ప్రభుత్వానికి శ్రద్ధ లేదని, మొక్కజొన్న రైతులను రోడ్లపైన వదిలేసారన్నారు. రైతు నిలదీస్తారని చెప్పి కాంగ్రెస్ పార్టీ మంత్రులు, ఎమ్మెల్యేలు, మండలానికి ఒక సెంటర్ మాత్రమే ప్రారంభిస్తున్న టు ఫోటోలకు ఫోజులిస్తూ నిప్పుల మీద నీళ్లు చల్లినట్లు ప్రయత్నం చేశారు. ప్రభుత్వం మొక్కజొన్న కొనుగోలు క్వింటాలుకు 2400 రూపాయలు మద్దతు ధర చెల్లిస్తామని చెప్పగానే ప్రైవేటు ట్రేడర్స్ కూడా ధర పెంచుతారు అనుకున్నది, ఇప్పుడు రైతులను ప్రభుత్వం పట్టించుకోకుండా చిల్లర ప్రయత్నాలు చేస్తుందన్నారు. కొనుగోలు విషయంలో ఎన్ని టన్నులు కొనుగోలు చేశారో దిగుబడి ఎన్ని లక్షల టన్నులు వస్తుందో ప్రభుత్వానికి ఇప్పటికీ అంచనా లేదు, కొనుగోలు చేసినటువంటి పంటను ఎక్కడ గోదాములలో ఉంచాలో కూడా తెలియడం లేదు మొక్కజొన్న కొనుగోలు మీద రాష్ట్ర ప్రభుత్వం, రేవంత్ రెడ్డి జీవో ఈ నిమిషానికి విడుదల చేయలేదన్నారు. జిల్లా మంత్రులైన సీతక్క, కొండ సురేఖ జీవో విడుదల చేయకుండా ఆలస్యం చేస్తున్నారు కొనుగోలు విషయంలో మీ ఉద్దేశం ఏమిటి అంటే రైతులను ముంచడమే రైతులు తిరగబడితే మీరు ప్రజలలో తిరగలేరు కొనుగోలు కేంద్రాలు మీరు ప్రారంభించి నెల రోజులు అవుతుంది గిరిజన మహిళ రైతులు, దళిత రైతులు, బలహీన వర్గాలు, నెల రోజుల నుండి 45 డిగ్రీల ఎండలో మాడిపోతున్నారు సిగ్గు అనిపిస్త లేదా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. జిల్లా కలెక్టర్ మీ పనితీరు మార్చుకోండి, మార్క్ఫెడ్ అధికారులారా మొక్కజొన్న పంటను కొనుగోలు చేస్తే చేస్తామని చెప్పాలి లేదా చేయమని చెప్పాలి. ఎకరానికి 26 క్వింటాల్ లోపే మొక్కజొన్న పంట కొనుగోలు చేస్తామనడం సరైన పద్ధతి కాదని నర్సంపేట నియోజకవర్గం లో వరంగల్ జిల్లాలో సారవంతమైన భూములలో ఎకరాకి 45 క్వింటాల దిగుబడి వచ్చిందని 26 క్వింటాల్ మీరు కొంటే మిగతా 19 క్వింటాల్ కాంగ్రెస్ పార్టీ, ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మీరే కొనాలని అన్నారు. కొనుగోలు కేంద్రాలు ప్రారంభించినప్పుడు సోయి ఉండాలి కదా రైతులను 45 డిగ్రీల ఎండలో రోడ్లపైకి లాగినారు నెలరోజులుగా మొక్కజొన్న రైతులను ఇబ్బంది పెడుతున్నారు. ఆనాడు కెసిఆర్ ప్రభుత్వం ఉన్నప్పుడు రైతుకు అందుబాటులో కాంటాలు ఉన్నాయి, ప్రతి మండలానికి ఆరు నుండి ఏడు చోట్ల కాంటాలు పెట్టించడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కాంట్రాక్టులు, కమిషన్లు, బిల్లులలో కలిసిపోతున్నారు. కాంట్రాక్టు పనుల మీద ఉన్నటువంటి సోయి రైతాంగం పండించే పంటల మీద ఎందుకు లేదన్నారు. నర్సంపేట నియోజకవర్గంలో మీరు చెప్పిన ప్రకటన ప్రకారమే 85 వేల ఎకరాల మొక్కజొన్న పంట ఉందన్నారు. అత్యధిక మొక్కజొన్న పంట తెలంగాణ రాష్ట్రంలో వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గంలోనే ఉందన్నారు. పంటకు సంబంధించిన గోదాములను గుర్తించే సోయి లేదు ప్రభుత్వానికి నియోజకవర్గ ప్రతి మండలంలో పదివేల మెట్రిక్ టన్నుల గోదాములు కేసిఆర్ ప్రభుత్వంలో కట్టించింది అధికారులకు కూడా సోయి లేదా అని మండిపడ్డారు. రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా నర్సంపేట నియోజకవర్గం లో లక్ష మెట్రిక్ టన్నుల గోదాములు ఉన్నాయన్నారు. గోదాములపైన సమీక్ష లేదు, మొక్కజొన్న రైతులు ఎక్కడికి అక్కడ నెలరోజుల నుండి ఎదురుచూస్తూ ఉంటే ఎందుకు సోయలేదు ఎందుకు ఆలోచన లేదో రైతులకు సమాధానం చెప్పాలన్నారు. ఎమ్మెల్యే మాధవరెడ్డి ఎన్నికల మేనిఫెస్టోలో పేజీ నెంబర్ 8 లో మొక్కజొన్న పంటకు 270 రూపాయల బోనస్ ఇస్తామని చెప్పారు. బోనస్ ఎగ్గొట్టారు కనీసం 2400 రూపాయల మద్దతు ధర దిక్కులేదు బయట 1700 నుండి 1800 మధ్య రేటు ఉన్నది ప్రతి ఒక్క మొక్కజొన్న రైతు 600 నుండి 700 రూపాయల వరకు నష్టపోతున్నారు అన్నారు. నర్సంపేట నియోజకవర్గం లో 90 వేల 360000 టన్నుల మొక్కజొన్న పంట దిగుబడి వస్తున్నది అన్నారు. రైతులు ప్రైవేట్ కు అమ్ముకున్న కూడా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమే బాధ్యత వహించాలి. ఆనాడు నేను శాసన సభ్యుడిగా ఉన్నప్పుడు 42 సెంటర్లు మొక్కజొన్న కేంద్రాలకు కేవలం నర్సంపేట నియోజకవర్గం లో పెట్టి కొనుగోలు చేసి ప్రతి క్వింటాకు మద్దతు ధర అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ మాజీ డైరెక్టర్, మాజీ జెడ్పి వైస్ చైర్మన్, నియోజకవర్గ కోఆర్డినేటర్, నర్సంపేట, దుగ్గొండి, నెక్కొండ మండల పార్టీ అధ్యక్షులు, జిల్లా నాయకులు, నియోజకవర్గ నాయకులు, క్లస్టర్ బాధ్యులు, మాజీ ఎంపీపీలు, మాజీ జెడ్పిటిసిలు, ముఖ్య నాయకులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ కౌన్సిలర్లు, అనుబంధ సంఘాల నాయకులు, వివిధ గ్రామాల గ్రామ పార్టీ అధ్యక్షులు పాల్గొన్నారు.



# కేసముద్రంలో పలుచోట్ల చలివేంద్రాల ఏర్పాటు





**కేసముద్రం,మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి,ఏప్రిల్. 23,తరంగాలు:** గురువారం కేసముద్రం మున్సిపాలిటీ పాలకమండలి ఆధ్వర్యంలో వేసవి ప్రయాణికులకు దాహం తీర్చడం కోసం మున్సిపాలిటీ పరిధిలోని పలుచోట్ల చలివేంద్రాలను ప్రారంభించిన కేసముద్రం మున్సిపల్ చైర్ పర్సన్ బానోత్ సునీత వెంకన్న, వైస్ చైర్ పర్సన్ అల్లం రామ నాగేశ్వర్ రావు.కేసముద్రం మున్సిపాలిటీ పొట్టి శ్రీరాములు సెంటర్ వద్ద పూలే సెంటర్ వద్ద సర్కిల్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, ఎస్సై క్రాంతి కిరణ్,పాల్గొని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలో విలేజ్ ఎన్టీఆర్ సెంటర్ వద్ద మున్సిపాలిటీ పరిధిలో అంబేద్కర్ సెంటర్ వద్ద తీవ్ర ఎండ సమయంలో ప్రజలకు దాహార్తిని తీర్చుకునేందుకు చలివేంద్రం కేంద్రాలు ఉపయోగపడతాయి అని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు, జిల్లా ట్రాన్స్పోర్ట్ అథారిటీ మెంబర్ రావుల మురళి వార్డ్ కౌన్సిలర్స్ దారావత్ కిషోర్, వేముల భారతి,కనుకుల సుభద్ర రాంబాబు , వల్లందాస్ ఉమా రవి ,బానోత్ విజయ భద్రు, నీలం దుర్గేష్,నెహ్రూ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ ఎండి ఆయాబ్ ఖాన్,సంకపల్లి నారాయణ రెడ్డి, మాజీ సర్పంచ్లు రడం వెంకన్న, బట్టు శ్రీను, అల్లం గణేష్ గ్రామ పార్టీ అధ్యక్షులు కొండా సురేష్, పోలపల్లి వెంకట్ రెడ్డి,రడం శ్రీను,బండి సుజాత ప్రభాకర్, ఎండి రఫీ, ఎండీ రషీద్ ఖాన్, ముజ్జు షేక్,శ్రీరామ్ కిరణ్, ఎలేందర్, తుపిలా వెంకన్న,నయీమ్,సుందర్ వెంకన్న, గౌష్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# భావోద్వేగాలతో నిండిన సంక్షేమ వారోత్సవాలు



- తల్లిదండ్రులకు పాదపూజ -- ప్రతిభావంతులకు సన్మానం"
- సంస్కారం, సమానత్వం, స్ఫూర్తి -- ఖమ్మం ఎస్సీ హాస్టల్లో సంక్షేమ వేడుకలు ఆకట్టుకున్నాయి"
- పాదపూజతో విలువల బోధన -- ఎస్సీబాలురా బీ హాస్టల్లో సంక్షేమ వారోత్సవాలు ప్రత్యేక ఆకర్షణ"

**ఖమ్మం టౌన్ తరంగాలు న్యూస్ ఏప్రిల్ 23**

ఎస్సీ బాలుర హాస్టల్(బి)లో మిన్నంటిన సంక్షేమ వారోత్సవాలు

– మాతృమూర్తులకు పాదపూజతో భావోద్వేగ క్షణాలు

– ప్రతిభావంతులకు ఘన సన్మానం -- సహపంక్తి భోజనాలతో సమానత్వ సందేశంప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "సంక్షేమ వారోత్సవాలు" నాలుగో రోజు కార్యక్రమాలు ఖమ్మం నగరంలోని ప్రభుత్వ ఎస్సీ బాలుర వసతిగృహం (బి) లో గురువారం అంగరంగ వైభవంగా జరిగాయి. ఆధ్యాత్మికత, సంస్కారం, సమానత్వం, విద్యా ప్రోత్సాహం ఇలా ఆల్ రౌండ్ గా నిలిచిన ఈ కార్యక్రమాలు తల్లిదండ్రులు, విద్యార్థులను భావోద్వేగానికి గురిచేశాయి.వసతిగృహ సంక్షేమ అధికారి కోటపాటి రుక్మారావు అధ్యక్షతన జరిగిన ఈ వేడుకల్లో ప్రతి ఘట్టం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. భారతీయ సంస్కృతిలో తల్లిదండ్రులే ప్రత్యక్ష దైవమనే సందేశాన్ని చాటి చెబుతూ విద్యార్థులు తమ తల్లిదండ్రులకు పాదపూజ నిర్వహించారు. తాంబూలంలో పాదాలను ఉంచి పవిత్ర జలంతో కడిగి, పూలతో అలంకరించి, నమస్కరించి ఆశీర్వాదాలు తీసుకున్న విద్యార్థులను చూసి తల్లిదండ్రులు ఆనందభాష్పాలు పెట్టారు. ప్రాంగణం ఒక్కసారిగా భావోద్వేగ వాతావరణంగా మారింది.ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో వినయం, కృతజ్ఞత, కుటుంబ విలువలు, సంస్కారం మరింత బలపడినట్లు పలువురు తల్లిదండ్రులు అభిప్రాయపడ్డారు.సంక్షేమ వారోత్సవాల సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన, క్విజ్, క్రీడలు, వక్తృత్వం తదితర పోటీలలో విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ప్రత్యేకంగా ఎంపిక చేసిన ముగ్గురు బెస్ట్ స్టూడెంట్స్కు వారి తల్లిదండ్రులకు శాలువాలతో ఘన సన్మానం చేసి, షీల్డ్స్, ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ ఘట్టం హాజరైన విద్యార్థుల్లో కొత్త ఉత్తేజాన్ని నింపింది.

"మేమూ కష్టపడి చదివి తదుపరి సారి పురస్కారాలు అందుకుంటాం" అంటూ పలువురు విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వసతి గృహ సంక్షేమ అధికారి కోటపాటి రుక్మారావు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థుల అభ్యున్నతికి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, హాస్టళ్లలో అందిస్తున్న పౌష్టికాహారం, విద్యా వసతులు, మెనూ, విద్యా ప్రోత్సాహక కార్యక్రమాలపై తల్లిదండ్రులకు సమగ్రంగా వివరించారు.ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని విద్యార్థులు ఉన్నత స్థానాలకు చేరుకోవాలని సూచించారు. కార్యక్రమంలో విద్యార్థులు"మేము క్రమశిక్షణతో ఉంటాము... మంచి పౌరులుగా ఎదుగుతాము... తల్లిదండ్రులకు గౌరవం ఇస్తాము... విలువలను పాటిస్తాము..."అంటూ ప్రతిజ్ఞ చేశారు.తదనంతరం విద్యార్థులు, తల్లిదండ్రులు, హాస్టల్ సిబ్బంది అందరూ కలిసి ఒకే చోట సహపంక్తి భోజనాలు చేశారు. ఈ దృశ్యం సమానత్వానికి ప్రతీకగా నిలిచింది. హాస్టల్ ఒకే కుటుంబమనే భావనను మరింత బలపరిచింది.ఈ సందర్భంగా తమ పిల్లల భవిష్యత్తు కోసం ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం, సంక్షేమ శాఖ చేస్తున్న కృషికి తల్లిదండ్రులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఉపముఖ్యమంత్రి వర్యులు మరియు మంత్రుల ఫోటోలు ప్రదర్శిస్తూ వారికి ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో హాస్టల్ సిబ్బంది నరేష్, వెంకన్న, శంకర్, తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.



# కేకే కమిటీ యొక్క విధి విధానాలు అస్తవ్యస్తంగా ఉన్నాయి

- డాక్టర్ కేవీ కృష్ణారావు




**ఖమ్మం టౌన్ తరంగాలు న్యూస్ ఏప్రిల్ 23**

మా సంఘము యొక్క సెక్రటేరియట్ ముట్టడి ఫలితమే కేకే కమిటీ నిర్మాణం లితెలంగాణ ఉద్యమకారుల ఫోరం రిజిస్టర్డ్ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ కె వి కృష్ణారావు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రిజిస్టర్డ్ సంఘం ఉమ్మడి ఖమ్మం జిల్లా చైర్మన్ పసుపులేటి నాసరయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రిజిస్టర్డ్ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ కె వి కృష్ణారావు పాల్గొని మాట్లాడారు . తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రిజిస్టర్డ్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సెక్రటేరియట్ ముట్టడి కార్యక్రమం ఫలితమే ఈ కేకే కమిటీ నిర్మాణం . కేకే కమిటీ యొక్క విధి విధానాలు అస్తవ్యస్తంగా ఉన్నాయని కొంతమందికి ప్రోత్సాహంగా మరి కొందరికి మానసిక క్షోభ గురి చేసే విధంగా ఉందని ఆ కమిటీకి కాలపరిమితి , చట్టబద్దత ఉండాలని కమిటీని గుర్తించే విధానం కూడా ఏ బి సి గా గుర్తించి ఏ క్యాటగిరిలో సకల సమ్మె ఉద్యమంలో పాల్గొన్న వారిలో వికలాంగులు , ఉద్యమకారులు ఉండాలి , బి క్యాటగిరిలో జైలు జీవితం అనుభవించిన వాళ్లు , కేసులు ఉన్నా వాళ్లు , సి క్యాటగిరిలో బైండెవరు కేసులు , ఉద్యమ సంఘం నాయకులు , ఫోటో వీడియో క్లిప్పింగులు , ఆడియో వీడియో క్లిప్పింగులు బట్టి గుర్తించి జీవో రిలీజ్ చేయాలి . ఉద్యమకారులు అందరికి న్యాయం చెయ్యాలి . ఏసి రూములలో కూర్చుని మాట్లాడుకోవడం కాదు డైరెక్ట్ గా ఉద్యమ నేతలు దగ్గరికి వెళ్లి అభిప్రాయ సేకరణ చేసి నికాసమైన ఉద్యమకారులను గుర్తించి వారికి కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చాలి . తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి ఐడెంటి కార్డు , ప్రతినెల స్వతంత్ర సమరయోధులకు ఇస్తున్నట్లు 25 వేల పెన్షన్ , 250 గజాల స్థలం ఇంటి నిర్మాణం కోసం పది లక్షలు మరియు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలి . ఉద్యమాల్లో పాల్గొన్న విద్యార్థులకు 5% వారికి లేకపోతే వారి కుటుంబాలకు రిజర్వేషన్ కల్పించాలని పేర్కొన్నారు . ఉమ్మడి ఖమ్మం జిల్లా కమిటీ , ఖమ్మం జిల్లా కమిటీ , నియోజకవర్గ కమిటీ లు వేశారు . ఈ కార్యక్రమంలో గౌరవ సలహాదారులు గుంతేటి వీరభద్రం , వైస్ చైర్మన్ బచ్చల పద్మాచారి , వర్కింగ్ చైర్మన్ బత్తినీ మధు గౌడ్ , కోఆర్డినేటర్ గా కోడిరెక్కఉమాశంకర్ ,కో చైర్మన్ గా లింగన బోయిన సతీష్ ,బాలిని భాస్కర్ రెడ్డి , బొబ్బిలి భరత్ చంద్ర , బురాన్ , ఆసిఫ్ , మోత్కురి వెంకటాచారి , గాజుల రవి కుమార్ , కామన అనంత లక్ష్మి , నల్ల స్వరూప రెడ్డి , కమలమ్మ తదితరులు పాల్గొన్నారు .

# ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠలో పాల్గొన్న మంత్రి పొంగులేటి



**పాలేరు ఆర్సీ,ఏప్రిల్ 23(తరంగాలు ):** కూసుమంచి మండలం లింగారాంతండా గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ అభయ ఆంజనేయ స్వామి, ధ్వజస్తంభం,నవగ్రహాలు, జంట నాగులు,నాభిశీల,స్థిర విగ్రహ యంత్ర ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ,గృహ నిర్మాణ,సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.వేద పండితులు మంత్రోచ్ఛారణ నడుమ స్వామి వారి ఆశీస్సులు ప్రజలందరి పై ఉండాలని పూజా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతనంగా నిర్మించిన ఆంజనేయ స్వామి ఆలయం గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణంను కలిగించిందని తెలిపారు.తండా వాసులంతా భగవంతుని కృపతో ఐక్యంగా కలిసి ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎదులాపురం మున్సిపల్ చైర్ పర్సన్ పోకబత్తిని అనిత,సర్పంచ్ బానోత్ పుష్ప,రవి కుమార్,స్థానిక నాయకులు,భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# తమిళనాట పోటెత్తిన ఓటరు

- దాదాపు 83శాతం పోలింగ్ నమోదు
- ఓటింగ్ ప్రక్రియ ముగిసాక పెరగవచ్చని అంచనా
- సిఎం అభ్యర్థుల నియోజకవర్గాల్లో 80శాతం దాటిన పోలింగ్

చెన్నై,ఏప్రిల్23 తమిళనాడు ఓటర్లు చరిత్రలో సరికొత్త రికార్డు సృష్టించారు.. తమిళనాడులో పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. సాయంత్రం ఐదు గంటల వరకు 82.24 శాతం పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల సంఘం ప్రకటించింది. సాయంత్రం 6 గంటలకు పోలింగ్ ముగియగా.. క్యూలైన్లలో నిల్చున్న వారికి మాత్రమే ఓటు వేయడానికి అనుమతి ఉంటుందని ఈసీ స్పష్టం చేసింది. రాష్ట్ర చరిత్రలోనే ఇదే అత్యధిక పోలింగ్ శాతంగా నిలిచింది. తమిళనాడులో మొత్తం 4,71,60,321 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. గతంలో రాష్ట్ర చరిత్రలో అత్యధిక పోలింగ్ 2011 ఎన్నికల్లో 78 శాతంగా నమోదైంది. 2021 ఎన్నికల్లో 73.63 శాతం పోలింగ్ మాత్రమే నమోదైంది. అయితే, ఈసారి ఆ రికార్డులన్నింటినీ అధిగమిస్తూ ఓటర్లు భారీగా పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చారు. ముఖ్యమంత్రి ఎం.కే. స్టాలిన్ పోటీ చేస్తున్న కొలత్తూరు నియోజకవర్గంలో 83.58 శాతం పోలింగ్ నమోదైంది. మాజీ సీఎం పళనిస్వామి పోటీ చేస్తున్న ఎడప్పాడి నియోజకవర్గంలో 89.09 శాతం పోలింగ్ నమోదవడం విశేషం. నటుడు విజయ్ పోటీ చేస్తున్న పెరంబూర్లో 86.72 శాతం పోలింగ్ నమోదైంది. తిరుచిరాపల్లి ఈస్ట్లో 79.32 శాతం పోలింగ్ నమోదైంది. ఎండలను సైత లెక్కచేయకుండా ఓటర్లు ఓటేసేందుకు క్యూ కట్టారు. ఇక, కొంగునాడు ప్రాంత జిల్లాల్లో కూడా రికార్డు స్థాయిలో ఓటింగ్ జరిగింది. కోయంబత్తూరు, తిరుప్పూర్, ఈరోడ్, సేలం, నమక్కల్, కరూర్, నీలగిరి, ధర్మపురి, కృష్ణగిరి జిల్లాల్లో 80 శాతానికి పైగా పోలింగ్ నమోదైంది. ఈసారి తమిళనాడు ఓటర్లు ప్రజాస్వామ్యంపై తమ నిబద్ధతను చాటారు. భారీ ఎత్తున పోలింగ్ జరగడంతో రాజకీయ పార్టీల్లో ఉత్కంఠ నెలకొంది. అధిక ఓటింగ్ శాతం ఫలితాలపై ఎలా ప్రభావం చూపుతుందన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. ఎన్నికల బరిలోకి తొలిసారిగా దిగిన విజయ్ పార్టీ ఏ మేరకు ప్రభావం చూపుతుందో చూడాలి. తమిళనాడులో అధికార డీఎంకే, ప్రతిపక్ష అన్నాడీఎంకేతో పాటు విజయ్ టీవీకే పార్టీల మధ్య త్రిముఖ పోరు నెలకొంది. ఎండల్ని లెక్క చేయకుండా తమిళ ప్రజలు ఓటు హక్కును వినియోగించుకున్నారు.

# కాళేశ్వరం పేరుతో తెలంగాణ సొమ్ము నాశనం

- మీడియా సమావేశంలో ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి

హైదరాబాద్,ఏప్రిల్23 కాళేశ్వరం అంశంలో హైకోర్టు తీర్పుపై మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్ రావు ఎందుకు సంబరాలు చేసుకుంటున్నారని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ప్రశ్నించారు. త్వరలోనే సంబరాల రాంబాబులను లోపలేస్తామని హెచ్చరించారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ... కేటీఆర్, హరీశ్.. ప్రజలను పక్కదోవ పట్టిస్తున్నారని విమర్శించారు. హైకోర్టు తీర్పుపై బీఆర్ఎస్ నాయకులు అబద్దాలు చెబుతున్నారన్నారు. కాళేశ్వరం కేసులో హైకోర్టు ఎవరికీ క్లీన్ చిట్ ఇవ్వలేదని ఎంపీ తెలిపారు. కాళేశ్వరంలో దోపిడీ చేసిన వాళ్లను వదిలిపెట్టేది లేదని హెచ్చరించారు. తన సొంత బ్రాండ్ కోసమే కేసీఆర్ కాళేశ్వరం కట్టారని.. తెలంగాణ సొమ్మును నాశనం చేశారని ఆరోపించారు. బ్రాండ్ కోసమే కేసీఆర్ తట్టెడు అబద్దాలు, పిట్ట కథలు చెప్పారని మండిపడ్డారు. రెండు సంవత్సరాలకే కాళేశ్వరం ఎందుకు కుంగిపోయిందని ఎంపీ ప్రశ్నించారు. '24 గంటల్లో సినిమా చూపిస్తామన్న బీజేపీ ఎక్కడికి పోయిందన్నారు. సీబీఐ విచారణ ఎందుకు ఆలస్యం అవుతోందన్నారు. బీజేపీ నాయకులు వెంటనే సీబీఐతో విచారణ చేయించండని డిమాండ్ చేశారు. మానిపోయిన గాయానికి మళ్లీ మందు పెట్టేందుకు కేసీఆర్ బయటకు వచ్చారని వ్యాఖ్యానించారు. సెంటిమెంట్ డైలాగులతో ప్రజలను మళ్లీ మోసం చేస్తున్నారని అన్నారు.

# రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి





- వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నరుకుడు వెంకటయ్య

**వర్ధన్నపేట ప్రతినిధి, ఏప్రిల్ 23,తరంగాలు :** రైతుల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని,రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నరుకుడు వెంకటయ్య అన్నారు.వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలంలోని చెన్నారం ,రామోజీ కుమ్మరి గూడె ం,ల్యాబర్తి, బండౌతపురం,రామవరం, గ్రామాలలో వడ్ల(ఐకెపి) కొనుగోలు కేంద్రాలను వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆదేశాల మేరకు వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నరుకుడు వెంకటయ్య మార్కెట్ (డి పి ఎం)దాసు,వర్ధన్నపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎద్దు సత్య నారాయణ ,ఐనవోలు టెంపుల్ చైర్మన్ కమ్మగోని ప్రభాకర్ గౌడ్ ,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్బిడి రాజి రెడ్డి,కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు పోశాల వెంకన్న గౌడ్ ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని,రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర లభిస్తుందని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సంబంధిత అధికారులు అందుబాటులో ఉండాలన్నారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం చేసినట్లు రైతులకు అనిపిస్తే, ఎలాంటి ఇబ్బందులు ఉన్న ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజుని దృష్టికి తీసుకురావాలని తెలిపారు.రైతుల సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కార్ అనేక సంక్షేమ కార్యక్రమాలను చేపడుతుంది.రైతును రాజు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం రమణాచారి, సిసి అనిత, మండల సమైక్య అధ్యక్షురాలు ప్రమిల దేవి,చెన్నారం సర్పంచ్ సింధం లలిత లక్ష్మీనారాయణ,ల్యాబర్తి ఉప సర్పంచ్ గంగా రాజు,ఎస్సీ విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి చిదుముళ్ళ భాస్కర్,రామోజీ కుమ్మరిగూడెం సర్పంచ్ భూక్యా సుశీల శంకర్,రామవరం సర్పంచ్ మీనా, భూక్యా మల్లు నాయక్, ఉప సర్పంచ్ భూక్యా తిరుపతి, బర్ల సహదేవ్, బర్ల సతీష్, కర్ర ప్రశాంత్ రెడ్డి, గజ్జెల సోమ నర్సయ్య, ఎండీ జె లిల్,తదితరులు పాల్గొన్నారు.





# ప్రగతి చక్రంపై నిర్లక్ష్యపు చీడ !



హైదరాబాద్,ఏప్రిల్23 అధికారంలోకి రావడానికి అనేక హామీలు గుప్పించడం, తరవాత వాటిని విస్మరించడం పరిపాటిగా మారింది. అలవికాని హామీలు ఇవ్వడం, ప్రజలను మోసం చేయడం అలవాటు చేసుకున్నారు. బిఆర్ఎస్ బాటలోనే ఇప్పుడు కాంగ్రెస్ కూడా మోసాల దారిలో నడుస్తోంది. ఇచ్చిన హామీలను అమలు చేయలేక చతికిల పడింది.రాష్ట్ర ఆదాయం మొత్తాన్ని వడ్డీలు కట్టడానికే అన్నట్లుగా అప్పులు చేసి చూపారు. అప్పులతో తెలంగాణ చితికి పోతోంది. ఇందులో అన్ని పార్టీలతది ఒకటే దారిగా ఉంది. తెలంగాణ ఏర్పడ్డాక కెసిఆర్ ప్రభుత్వ హాయంలో ఆర్టీసి దాదాపు రెండునెలల పాటు సమ్మెకు దిగింది. వారిని పూర్తిగా నిర్లక్ష్యం చేసింది. ఆర్టీసిని ప్రభుత్వంలో విలీనం చేస్తామన్న హామీని ఆనాడు కెసిఆర్, ఈనాడు రేవంత్ రెడ్డి ఇద్దరూ నిలబెట్టుకోలేక పోయారు. దూరదృష్టి లేక రవాణా శాఖ.. సమ్మెకు కారణమయ్యారు. ప్రభుత్వంలో ఆర్టీసీ విలీనం, వేతన సవరణ, బకాయిల చెల్లింపు సహా మొత్తం 32 అంశాలపై కార్మిక సంఘాల జేఏసీ ఏడాది కాలంగా ప్రభుత్వ పెద్దలకు, ఆర్టీసీ యాజమాన్యానికి వినతిపత్రాలు ఇచ్చింది.. విజ్ఞాపనలు చేసింది. సమ్మెకు వేళయిన తరుణంలో మంగళవారం ఆగమేఘాలపై అధికారుల కమిటీ పేరుతో ప్రభుత్వం ఓ కంటి తుడుపు ప్రతిపాదనను తెరపైకి తెచ్చింది. ఏడాదిగా పట్టింపులేనితనం ప్రదర్శించి, ఇప్పుడు నాలుగు వారాల గడువు కోరటం విడ్డూరం.ఇలాంటి కాలయాపన కమిటీతో ఒరిగేదేమీ లేదని భావించిన కార్మికులు, సమస్యలు పరిష్కరించే వరకు వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని తేల్చిచెప్పి, మంగళవారం అర్ధరాత్రి నుంచే సమ్మెకు వెళ్లారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసీ బస్సు చక్రాలు ఆగిపోయాయి. 6,000 బస్సులు డిపోలకే పరిమితమయ్యాయి. ప్రతి రోజూ 60 లక్షల మంది ప్రయాణించే ఆర్టీసీలో సమ్మెతో ప్రజానీకం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఓ వైపు ఎండలు మండిపోతుంటే ప్రైవేటు వాహనాలు అందుబాటులో లేక ప్రయాణాలు ప్రయాసగా మారాయి. విద్యార్థులు, రోజువారీ, కూలీలు, ఉద్యోగులు, తక్కువ ఖర్చుతో కూడిన ప్రజా రవాణాను ఆశ్రయించే ఇతర ప్రయాణికులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. డిపోల వద్ద కార్మికుల ధర్నాలు, పోలీసులు అడ్డుకోవడంతో పలుచోట్ల ఉద్రిక్త వాతావరణం నెలకొన్నది.మహాలక్ష్మి పథకంతో ఆర్టీసీ నష్టాల్లో సాగుతోంది. ఆర్టీసీ కార్మికులను ఒప్పించలేక, మెప్పించలేక చతికిలపడిన తీరు రేవంత్ సర్కార్ అసమర్థతకు నిదర్శనంగా చూడాలి. మాటలు, ఆవేశంతో కూడిన ప్రసంగాలతో ప్రజలను ఎల్లకాలం బురిడీ కొట్టించలేమని అధికార కాంగ్రెస్ నేతలు గుర్తించాలి. నిత్యం అరకోటి మందికి పైగా ప్రయాణించే ప్రజారవాణా వ్యవస్థలో సమస్యల పరిష్కారం చూపడంలో రెండున్నరేళ్లుగా నిర్లక్ష్యం వహించారు. ప్రభుత్వం ఇంకా దాటవేత ధోరణి అవలంబించి సమస్యను జటిలం చేయకుండా సమ్మెకు కారణాలను గుర్తించి పరిష్కరించాలి. ఆర్టీసీ కార్మికుల,రాష్ట్ర ప్రజల విస్తృత ప్రయోజనాల దృష్ట్యా సమ్మెకు సత్వరమే పరిష్కారం కనుగొనాలి. ఈ దిశగా సర్కార్ చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. ఎన్నికల్లో డిక్లరేషన్లు, మ్యానిఫెస్టోలో హామీలు గుప్పించి, ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన హస్తం నేతలు పాలనను గాలికి వదిలేసి రాష్ట్రాన్ని అల్లకల్లోలం చేస్తున్నారు. ఇప్పుడు ప్రజా రవాణా వ్యవస్థ కూడా ఆ జాబితాలో చేరిపోయింది. హామీల అమలు, సమస్యల పరిష్కారంలో కాంగ్రెస్ సర్కార్ నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ కార్మిక సంఘాలు సమ్మెబాట పట్టాయి. అధికారంలోకి రావటానికి కాంగ్రెస్ నేతలు ఇచ్చిన హామీలను ఇప్పుడు మరచిపోయి మాట్లాడుతున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం కోసం ప్రణాళికను ప్రకటించినా ఆచరణలో పెట్టలేకపోయింది. తాము అధికారంలోకి వస్తే ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడంతో పాటు పీఆర్సీ పరిధిలోకి తీసుకొస్తామని, ఉద్యోగాలను క్రమబద్ధీకరిస్తామని, ఖాళీలను భర్తీ చేస్తామని కాంగ్రెస్ హామీల మీద హామీలు గుప్పించింది. దీంతో ఆర్టీసీ కార్మికులు కాంగ్రెస్ మాటలనునమ్మారు. రెండున్నరేండ్లు గడిచినా కాంగ్రెస్ సర్కార్ ఆర్టీసీ గురించి పట్టించుకోవట్లేదు. ఆరు గ్యారెంటీల్లోని ఒక గ్యారెంటీ అయిన మహాలక్ష్మి పథకంలో ఒక భాగమైన 'మహిళలకు ఆర్టీసీలో బస్సుల్లో ఉచిత ప్రయాణ పథకం' తీసుకొచ్చింది. కానీ ఆర్టీసీకి ప్రభుత్వం నిధులు ఇవ్వటంలేదు. ఇప్పుడు కార్మిక సంఘాల జేఏసీ అడుగుతున్న డిమాండ్లలో ఫ్రీ బస్ పథకం నిధుల విడుదల అంశం కీలకమైనది కావడం గమనార్హం. మహిళలకు ఉచిత ప్రయాణంతో ఆర్టీసీ లాభాల్లోకి దూసుకెళ్లిందని చెప్పుకొంటున్న ప్రభుత్వ పెద్దలు.. కార్మికుల సమస్యలు ఎందుకు పరిష్కరించటంలేదో చెప్పాలి. ఇకపోతే ఎన్నికల ముందు కాంగ్రెస్ నిరుద్యోగ మ్యానిఫెస్టోను ప్రకటించింది. తమ ప్రభుత్వం ఏర్పడిన ఏడాదిలోగా 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీని చిక్కడపల్లి లైబ్రరీకి తీసుకువచ్చి నిరుద్యోగుల్లో ఆశలు పెంచింది. ప్రియాంక గాంధీతో సరూర్‌నగర్ స్టేడియంలో యూత్ డిక్లరేషన్ ప్రకటించి నిరుద్యోగులను తమ వైపు తిప్పుకున్నది. 2 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని నిరుద్యోగుల్లో ఆశలు కల్పించారు. అది నిజమని నమ్మిన ఎంతోమంది బస్సు యాత్రలు నిర్వహించి ఆ పార్టీకి అనుకూలంగా ప్రచారం నిర్వహించారు. ఎన్నికల్లో ఆ పార్టీకి ఓటు వేయడమే కాదు, ఏకంగా పత్తి చేలు, వ్యవసాయ బావుల వద్ద కూలీలు, రైతులను కలిసి, కాళ్లు మొక్కి కాంగ్రెస్‌కు ఓట్లు వేయించేలా తమ వంతు ప్రయత్నించారు. పదేండ్లపాటు అధికారానికి దూరంగా ఉన్న కాంగ్రెస్ నాయకులకు ఉద్యోగాలు వచ్చాయి తప్ప నిరుద్యోగులకు ఒక్క ఉద్యోగమూ రాలేదు. ఇలా అనేక హామీలను ఇచ్చి, వాటిని మరిచారు. ఇప్పుడు గత ప్రభుత్వాన్ని తిట్టడం తప్ప రెండున్నరేళ్లుగా గట్టిగా చేసిన కార్యక్రమం ఒక్కటీ లేదు. హామీల అమలులో నిజాయితీ లేకుంటా గత బిఆర్ఎస్‌కు పట్టిన గతే కాంగ్రెస్‌కు పడుతుంది. పదేళ్లపాటు అధికారంలో ఉంటామన్న భరోసాకు ప్రజలు చెల్లచీటీ పలుకుతారని గుర్తించాలి.

## అద్దె బస్సులను నడిపేందుకు యత్నం

### సమ్మెను విచ్ఛిన్నం చేయవద్దని వేడుకున్న కార్మికుడు

జనగామ,ఏప్రిల్ 23 రాష్ట్ర వ్యాప్తంగా రెండో రోజు ఆర్టీసీ కార్మికుల సమ్మె కొనసాగుతున్నది. పోలీసుల పహారా మధ్య బలవంతంగా అద్దె బస్సులను నడిపేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తుండగా ఆర్టీసీ కార్మికులు ఎక్కడి కక్కడ అడ్డుకుంటున్నారు. తాజాగా జనగామ జిల్లాలో నిరసనకు దిగిన ఆర్టీసీ కార్మికులను అడ్డుకోవద్దంటు ఓ ఆర్టీసీ కార్మికుడు పోలీసుల కాళ్లు పట్టుకుని వేడుకున్న సంఘటన ప్రతి ఒక్కరిని కదలించింది. జనగామ ఆర్టీసీ డిపో ఎదుట సీఐ సత్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో భారీ బందోబస్తు నడుమ జనగామ డిపో నుండి వివిధ ప్రాంతాలకు బస్ కు ఒక కానిస్టేబుల్‌ను పెట్టి పంపిస్తున్నారు. ఈ క్రమంలో న్యాయమైన తమ డిమాండ్ల కోసం రోడ్డెకిన తమను అడ్డుకోవద్దంటూ పోలీసుల కాళ్లు మొక్కి వేడుకున్నాడు. కాగా, డిమాండ్స్ నెరవేర్చే వరకు సమ్మె ఆపేదే లేదని ఆర్టీసీ కార్మికులు స్పష్టం చేస్తున్నారు.

## బెంగాల్లోనూ పోటెత్తిన జనం

- ఓటేసేందుకు భారీగా తరలివచ్చిన ఓటర్లు
- దాదాపు 90శాతం వరకు పోలింగ్ నమోదు
- చెదురు ముదరు ఘటనలు మినహా ప్రశాంతం

కోల్‌కతా,ఏప్రిల్23 పశ్చిమ బెంగాల్‌లో తొలి విడత పోలింగ్ భారీ రికార్డుల్ని క్రియేట్ చేస్తోంది. చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా ఓటర్లు పోలింగ్ సెంటర్ల ముందు బారులు తీరారు. సాయంత్రం 5 గంటల వరకు బెంగాల్‌లో 90 శాతం మేర ఓటింగ్ నమోదైంది. చాలా మంది ఇంకా క్యూ లైన్లలో నిలిచి ఉండటంతో ఈ పోలింగ్ శాతం మరింత పెరిగే అవకాశం కనిపిస్తోంది. తొలి విడతలో భాగంగా బెంగాల్‌లో 152 స్థానాలకు గురువారం ఓటింగ్ జరిగింది. బెంగాల్‌లో మొత్తం అసెంబ్లీ నియోజకవర్గాలు 294 కాగా, రెండోదైన చివరి విడత పోలింగ్ 142 స్థానాలకు ఏప్రిల్ 29న జరుగనుంది. పోలింగ్ సరళిని చూస్తే అధికార తృణమూల్ కాంగ్రెస్(టీఎంసీ), ప్రతిపక్ష బీజేపీకి మధ్య హోరాహోరీ పోరు జరిగినట్లు తెలుస్తోంది. బెంగాల్ మొదటి విడత ఎన్నికల్లో 1478 మంది అభ్యర్థులు పోటీ చేశారు. బెంగాల్ ఎన్నికల్లో మరోవైపు హింస చెలరేగింది. ముర్షిదాబాద్‌లో టీఎంసీ కార్యకర్తలు ఏయూజేపీ పార్టీ చీఫ్ హుమాయున్ కబీర్‌పై దాడులు చేశారు. సిలిగురిలో టీఎంసీ, బీజేపీ కార్యకర్తల మధ్య ఘర్షణ జరిగింది. కుమార్‌గంజ్‌లో బీజేపీ అభ్యర్థి సువేందు సర్కార్‌పై టీఎంసీ గుండాలు దాడికి పాల్పడ్డారు. మరోవైపు, ఈ ఓటింగ్ చూస్తే ఎస్ఐఆర్ పక్రియ, ఓట్ల తొలగింపుపై ప్రజల కోపాన్ని సూచిస్తోందని ఇది టీఎంసీకి అనుకూలమే అని సీఎం మమతా బెనర్జీ వ్యాఖ్యలు చేశారు. మరోవైపు, మే 4 టీఎంసీకి గుడ్ బై అంటూ బీజేపీ చెబుతోంది. గంటగంటకు పోలింగ్ పెరుగుతుండటంతో అధికార వ్యతిరేక ఓటింగ్ నమోదవుతున్నట్లు రాజకీయ నిపుణులు చెబుతున్నారు.

## కాళేశ్వరంపై సుప్రీం కోర్టులో అప్పీల్

### తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం

హైదరాబాద్,ఏప్రిల్23 కాళేశ్వరం ప్రాజెక్టు తీర్పు నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ అంశంపై సుప్రీంకోర్టును ఆశ్రయించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. కాళేశ్వరం తీర్పును సవాలు చేస్తూ స్పెషల్ లీవ్ పిటిషన్ దాఖలు చేయాలని టీజీ సర్కార్ నిర్ణయించింది. ఇప్పటికే న్యాయ విభాగంతో చర్చలు పూర్తయ్యాయని, తదుపరి చర్యలకు సిద్ధమవుతున్నట్లు అధికార వర్గాలు తెలిపాయి. ప్రాజెక్టుకు సంబంధించిన వివిధ అంశాలపై న్యాయస్థానంలో పూర్తి వివరాలు సమర్పించాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ పరిణామం రాష్ట్ర రాజకీయాల్లోనూ, పాలనా వర్గాల్లోనూ చర్చనీయాంశంగా మారింది. కాగా, కాళేశ్వరం ప్రాజెక్టులో అవకతవకలపై విచారణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌పై దాఖలైన పిటిషన్లపై తెలంగాణ హైకోర్టు సంచలన తీర్పు వెల్లడించిన సంగతి తెలిసిందే. కమిషన్ సమర్పించిన నివేదిక ఆధారంగా బీఆర్ఎస్ అధ్యక్షుడు, మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావు, ఐఏఎస్ అధికారి స్మితా సబర్వాల్, మాజీ ఐఏఎస్ ఎస్కే జోషిపై ఎలాంటి చర్యలు తీసుకోరాదని ప్రభుత్వాన్ని ఆదేశించింది. అంతేకాకుండా, జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ విచారణలో పలు నిబంధనలు పాటించలేదని హైకోర్టు అభిప్రాయపడింది. ఈ నేపథ్యంలో కమిషన్ నివేదిక ఆధారంగా ముందస్తు చర్యలు చేపట్టరాదని స్పష్టం చేసింది.


## అక్రమాస్తుల కేసులో ఎసిబి కోర్టు కీలక నిర్ణయం

### అసిస్టెంట్ కమిషనర్ శాంతికి రెండ్రోజుల కస్టడీ

విజయవాడ,ఏప్రిల్23 ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో ఆంధ్రప్రదేశ్ దేవాదాయశాఖ అసిస్టెంట్ కమిషనర్ కాళింగిరి శాంతికి సంబంధించి విజయవాడ ఏసీబీ కోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. ఆమెను మరోసారి రెండు రోజుల పాటు ఏసీబీ కస్టడీకి అప్పగిస్తూ కోర్టు అనుమతినిచ్చింది.ప్రస్తుతం విజయవాడ జిల్లా జైలులో జ్యుడిషియల్ రిమాండ్‌లో ఉన్న శాంతిని, తదుపరి విచారణ నిమిత్తం తమ కస్టడీకి ఇవ్వాలని ఏసీబీ అధికారులు కోర్టును కోరారు. దీనిపై విచారణ జరిపిన న్యాయస్థానం శుక్ర,శనివారాల్లో రెండు రోజుల పాటు శాంతిని ఏసీబీ కస్టడీకి తీసుకునేందుకు అనుమతించింది. ఆమె అక్రమంగా కూడబెట్టినట్లుగా భావిస్తున్న ఆస్తులు, బినామీ వ్యవహారాల గురించి అధికారులు ఆమెను లోతుగా ప్రశ్నించనున్నారు. ఈ నెల ప్రారంభంలో ఏసీబీ అధికారులు నిర్వహించిన సోదాల్లో శాంతికి సంబంధించి భారీగా అక్రమ ఆస్తులు వెలుగు చూశాయి. తాడేపల్లి, విశాఖపట్నం సహా పలు చోట్ల నిర్వహించిన సోదాల్లో సుమారు 770 గ్రాముల బంగారం, 3 కిలోల వెండి, ఒక భవనం, ఎ÷-లాట్లు, కీలక పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. ఇప్పటికే ఆమె రిమాండ్‌ను మే 5వ తేదీ వరకు కోర్టు పొడిగించిన సంగతి తెలిసిందే. అక్రమాస్తుల కేసులో అరెస్ట్ అయిన నేపథ్యంలో, నిబంధనల ప్రకారం ప్రభుత్వం ఆమెను ఇప్పటికే విధుల నుంచి సస్పెండ్ చేసింది. 2020లో దేవాదాయ శాఖలో అసిస్టెంట్ కమిషనర్‌గా చేరిన శాంతి, గతంలో కూడా కొన్ని వివాదాల కారణంగా సస్పెన్షన్‌కు గురై, ఇటీవలే విధుల్లో చేరాల్సి ఉండగా ఈ కేసులో చిక్కుకున్నారు. ఏసీబీ అధికారులు ఈ రెండు రోజుల కస్టడీలో మరిన్ని కీలక ఆధారాలు సేకరించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

# రామాయణంలో రావణ, కుబేర యుద్ధం

**భారీ స్థాయిలో చిత్రీకరిస్తున్న దర్శకుడు**



బాలీవుడ్ దర్శకుడు నితీష్ తివారీ దర్శకత్వంలో రణబీర్ కపూర్ హీరోగా రూపుదిద్దుకుంటున్న అత్యంత భారీ బ్జడెట్ చిత్రం 'రామాయణం' గురించి ఒక సంచలన వార్త ప్రస్తుతం హాట్ టాపిక్‌గా మారింది. సాధారణంగా రామాయణం కథ అనగానే శ్రీరాముడి బాల్యం లేదా జననంతో మొదలవుతుందని మనందరికీ తెలుసు, కానీ ఈ చిత్రంలో దర్శకుడు నితీష్ తివారీ సరికొత్త ప్రయోగానికి శ్రీకారం చుడుతున్నట్లు తెలుస్తుంది. ఈ సినిమాలో రావణుడిగా నటిస్తున్న కన్నడ సూపర్ స్టార్ యష్ పవర్‌ఫుల్ ఎంట్రీతో, రావణ-కుబేర యుద్ధంతో ప్రారంభం కాబోతుందని తెలుస్తుంది. తన సోదరుడైన కుబేరుడిపై దాడి చేసి, స్వర్ణ లంకను మరియు పుష్పక విమానాన్ని రావణుడు స్వాధీనం చేసుకునే ఘట్టాన్ని అత్యంత భారీ స్థాయిలో వెండితెరపై చూపించబోతున్నట్లు సమాచారం. భారతీయ సినీ చరిత్రలోనే మునుపెన్నడూ లేని విధంగా సుమారు 4,000 కోట్ల భారీ బడ్జెట్‌తో నిర్మితమవుతున్న ఈ చిత్రం రెండు భాగాలుగా విడుదల కానుంది. ఇందులో రాముడిగా రణబీర్ కపూర్, సీతగా సాయి పల్లవి, హనుమంతుడిగా సన్నీ డియోల్ నటిస్తున్నారు. ఇటీవల లాస్ ఏంజిల్స్‌లో జరిగిన ప్రత్యేక స్క్రీనింగ్‌లో ప్రదర్శించిన 20 నిమిషాల ఫుటేజీ చూసిన విశ్లేషకులు, ముఖ్యంగా లంకా నగరం మరియు రావణుడి యుద్ధ సన్నివేశాల్లోని ఘట్టాలు హాలీవుడ్ స్థాయిని మించి ఉన్నాయని ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు. రావణుడి శక్తిని, ప్రతాపాన్ని చూపే ఈ విజువల్ స్పెక్టాకిల్ మొదటి భాగం 2026 దీపావళికి, రెండో భాగం 2027 దీపావళికి ప్రేక్షకుల ముందుకు రానుంది.




# నేను తెరిస్తే అంతే సంగతులు

**గీతామాధురి యూట్యూబ్ ఇంటర్వ్యూ**



తెలుగు సినీ సంగీత ప్రపంచంలో తన స్వరంతో ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న ప్రముఖ గాయని గీతా మాధురి మరోసారి వార్తల్లో నిలిచారు. పాటలతోనే కాదు, టీవీ షోలతో, సోషల్ మీడియాలో తన యాక్టివ్‌నెస్‌తో కూడా ప్రేక్షకులను ఆకట్టుకుంటున్న ఆమె, తాజాగా చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు నెట్టింట హాట్ టాపిక్‌గా మారాయి. గీతామాధురి ఇటీవల ఓ యూట్యూబ్ ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో కొన్ని ఆసక్తికర విషయాలు వెల్లడించారు. ఈ



ఇంటర్వ్యూకి సంబంధించిన ప్రోమో విడుదల కాగా, అందులో ఆమె చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి. ప్రోమోలో గీతామాధురి మాట్లాడుతూ నేను ఎప్పుడో ఒక రోజు కాఫీ షాప్‌కి వెళ్తాను. ఆ రోజే ఏదో ఒక ప్రేమ జంట అక్కడికి వస్తుంది. నేను వెళ్లినప్పుడే ఎవరో ఒకరు దొరుకుతారు. ఇలా చాలా మంది నాకు కనిపించారు' అంటూ నవ్వుతూ చెప్పారు. అయితే ఈ విషయంపై ఆమె చేసిన మరో కామెంట్ సంచలనం సృష్టించింది.నేను చూసిన వాటి గురించి నోరు తెరిస్తే కాపురాలు కూలిపోతాయి అంటూ గీతామాధురి చెప్పడం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.గీతామాధురి చెప్పిన ఆ జంటలు ఎవరు? వారు టాలీవుడ్‌కు చెందినవారా? లేక ఆమె వ్యక్తిగత పరిచయాల్లో ఉన్నవారా? అనే విషయంపై నెటిజన్లు చర్చలు మొదలుపెట్టారు. అయితే ఈ అంశంపై పూర్తి వివరాలు తెలుసుకోవాలంటే పూర్తి ఎపిసోడ్ విడుదలయ్యే వరకు వేచి చూడాల్సిందే. ఇక గీతామాధురి కెరీర్ విషయానికి వస్తే? ఒకవైపు కుటుంబ బాధ్యతలు నిర్వర్తిస్తూ, మరోవైపు పాటలు, టీవీ షోలతో బిజీగా గడుపుతున్నారు. నందు భార్యగా, ఇద్దరు పిల్లల తల్లిగా కుటుంబాన్ని చూసుకుంటూనే తన కెరీర్‌ను బ్యాలెన్స్ చేసుకుంటున్నారు.

# మెక్సికోలో వారణాసి సీన్స్ ప్రదర్శన




రాజమౌళి దర్శకత్వంలో మహేశ్ బాబు హీరోగా ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతోన్న చిత్రం 'వారణాసి'కోసం ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా ఉన్న సినీప్రియులు ఎదురుచూస్తున్నారు. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన ఒక వార్తను ఎస్ఎస్ కార్తికేయ పంచుకున్నారు. మెక్సికోలో జరగనున్న ఓ సినీ వేడుకలో ఈ చిత్రంలోని కొన్ని సన్నివేశాలను ప్రదర్శించనున్నట్లు తెలిపారు. మెక్సికో వేదికగా ఏప్రిల్ 24 నుంచి 26 వరకు జరగనున్న కామిక్ కాన్ ఎక్స్‌పీరియన్స్‌లో 'వారణాసి'కి సంబంధించిన ఎక్స్‌క్లూజివ్ కంటెంట్‌ను ప్రదర్శించను న్నారు. ఈ సినిమాకు సంబంధించిన మేకింగ్ వీడియోలు, బిహైండ్ ది సీన్స్‌తో పాటు కొన్ని కీలకమైన సన్నివేశాలతో కూడిన గ్లింప్స్‌ను ప్రేక్షకులకు చూపించనున్నారు. ఈ వేడుకకు కార్తికేయ హాజరు కానుండగా.. రాజమౌళి ప్రత్యేక వీడియో సందేశంతో అక్కడి అభిమానులను ఉద్దేశించి ప్రసంగించనున్నారు. వచ్చే ఏడాది ఏప్రిల్ 7న ప్రపంచవ్యాప్తంగా ఐమ్యాక్స్ ఫార్మాట్‌లో విడుదల కానుంది. ప్రస్తుతం హైదరాబాద్‌లో భారీ షెడ్యూల్ జరుగు తోంది. అంతర్జాతీయస్థాయిలో భారతీయ సినిమా సత్తాను చాటేలా ఈ సినిమాను రాజమౌళి అత్యున్నత సాంకేతిక విలువలతో రూపొందిస్తున్నారు. మహేశ్‌కు జోడీగా ప్రియాంక చోప్రా నటిస్తున్నారు.

# రాకా మూవీలో దీపికదే కీ రోల్

**ఆమె నటించదన్న వార్తలపై టీమ్ స్పందన**



అల్లు అర్జున్ హీరోగా అట్లీ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న చిత్రం 'రాకా'. భారీస్థాయిలో రూపొందుతోన్న ఈ సినిమాలో బన్నీకి జోడీగా బాలీవుడ్ నటి దీపికా పదుకొణె నటిస్తున్నారు. ఇటీవల ఆమె రెండోసారి తల్లి కానున్నట్లు సోషల్ మీడియా వేదికగా ప్రకటించిన సంగతి తెలిసిందే. దీంతో ఈ సినిమాపై రూమర్స్ మొదలయ్యాయి. షూటింగ్ ఆలస్యం అవుతుందని.. దీపిక స్థానంలో మరో నటిని తీసుకోనున్నారని వార్తలు వచ్చాయి. తాజాగా వాటిని 'రాకా' టీమ్ ఖండించింది. సినిమాలో దీపిక పాత్ర నిడివి తగ్గించారనే ప్రచారాన్ని కూడా కొట్టేసింది. సినిమాలో ఆమె పాత్ర కీలకమైనదని షూటింగ్ కూడా అనుకున్న షెడ్యూల్స్ ప్రకారమే సాగుతోందని స్పష్టం చేసింది. రూమర్స్‌ను షేర్ చేయొద్దని విజ్ఞప్తి చేసింది. సన్ పిక్చర్స్ నిర్మిస్తోన్న ఈ ఫాంటసీ ఎంటర్‌టైనర్‌లో దీపిక కొన్ని క్రేజీ యాక్షన్ సన్నివేశాల్లోనూ నటించనున్నట్లు తెలుస్తోంది. అవసరమైన జాగ్రత్తలు తీసుకుంటూ ఆమె ఈ సీక్వెన్స్ చేస్తున్నట్లు సమాచారం. ఈ చిత్రంలో ఆమెతో పాటు మరికొందరు హీరోయిన్‌లు కూడా నటించనున్నట్లు వార్తలు వస్తున్నాయి. రష్మిక, జాన్వీకపూర్, మృణాల్ ఠాకూర్ పేర్లు కూడా వినిపిస్తున్నప్పటికీ, అధికారికంగా మాత్రం ఇంకా చిత్రబృందం వెల్లడించలేదు. ఇందులో ప్రధాన పాత్రల్లో ఎవరు అతిథి పాత్రల్లో ఎవరనే విషయంపై స్పష్టత రావడానికి మరింత సమయం పట్టే అవకాశాలు ఉన్నాయి. వచ్చే ఏడాది ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ సినిమాలోని లుక్ కోసం అల్లు అర్జున్ రోజూ 3, 4 గంటలు సమయం వెచ్చిస్తున్నారని సినీవర్గాలు చెప్పాయి.




# వరుస ఫ్లాప్‌లతో శ్రీలీల డిసప్పాయింట్



## హిట్‌లు లేకపోవడంతో కెరీర్‌లో ఒడిదుడుకులు

కన్నడ సినిమాలతో కెరీర్ ప్రారంభించి, టాలీవుడ్‌లో తక్కువ సమయంలోనే స్టార్ హీరోయిన్‌గా ఎదిగిన శ్రీలీల ప్రస్తుతం తన కెరీర్‌లో కీలక దశను ఎదుర్కొంటోంది. ప్రారంభంలో వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుని టాప్ హీరోయిన్ రేసులోకి వచ్చిన ఆమె ఇప్పుడు మాత్రం వరుస ఫలితాలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్టు కనిపిస్తోంది. దర్శకేంద్రుడు రాఘవేంద్రరావు దర్శకత్వంలో వచ్చిన 'పెళ్లి సందడి' సినిమాతో శ్రీలీల టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చింది. సినిమా ఆశించిన స్థాయిలో విజయం సాధించకపోయినా? ఆమెకు మాత్రం మంచి గుర్తింపు వచ్చింది. మొదటి సినిమా ఎ÷-లాప్ అయినా కూడా, ఇండస్ట్రీలో ఆమెకు వరుస అవకాశాలు రావడం విశేషం. రవితేజ సరసన నటించిన 'ధమాకా' సినిమా బ్లాక్‌బస్టర్ కావడంతో శ్రీలీల కెరీర్ ఒక్కసారిగా టర్న్ అయింది. ఆ విజయంతో ఆమె టాలీవుడ్‌లో టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగ్రా మారింది. వరుసగా అరడజను సినిమాలు ఆమె చేతిలో పడగా, కొన్నింటి ఫలితాలు నిరాశపరిచాయి. గత కొన్ని సంవత్సరాలుగా శ్రీలీల వరుస సినిమాలతో బిజీగా ఉన్నప్పటికీ, పెద్ద హిట్ మాత్రం ఆమెకు దక్కలేదు. 'పుష్ప 2'లో చేసిన ప్రత్యేక డాన్స్ నంబర్‌తో ఇతర భాషల ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించిన ఆమెకు తమిళ, హిందీ ఇండస్ట్రీల్లోౖ అవకాశాలు కూడా వచ్చాయి. తమిళంలో చేసిన 'పరాశక్తి' సినిమా బాక్సాఫీస్ వద్ద విఫలమైంది. దీంతో అక్కడ ఆమెకు ఆశించిన గుర్తింపు రాలేదు. ఇక హిందీలో అనురాగ్ బసు దర్శకత్వంలో చేస్తున్న సినిమా ఆలస్యం అవుతుండటం కూడా ఆందోళన కలిగిస్తోంది. ఆ ప్రాజెక్ట్ ఎప్పుడు పూర్తవుతుందో స్పష్టత లేకపోవడం గమనార్హం. ఇటీవల వచ్చిన 'ఉస్తాద్ భగత్ సింగ్'లో పవన్ కళ్యాణ్ సరసన నటించినా? సినిమాలో ఆమె పాత్రకు పెద్దగా గుర్తింపు రాలేదు. అదే సమయంలో గత ఏడాది వచ్చిన సినిమాలు కూడా కమర్షియల్‌గా పెద్ద విజయాలను అందుకోలేకపోయాయి. ప్రస్తుతం తెలుగులో పెద్దగా ప్రాజెక్టులు లేకపోవడంతో, శ్రీలీల తన భవిష్యత్తును బాలీవుడ్ సినిమాపైనే ఆధారపెట్టినట్టు కనిపిస్తోంది. ఇదిలా ఉండగా ధనుష్ హీరోగా తెరకెక్కుతున్న ఓ సినిమాలో ఆమెకు అవకాశం వచ్చిందనే వార్తలు వినిపిస్తున్నాయి. అయితే దీనిపై ఇంకా అధికారిక ప్రకటన లేదు. సినీ విశ్లేషకుల అభిప్రాయం ప్రకారం, ఈ సంవత్సరం శ్రీలీల కెరీర్‌కు అత్యంత కీలకం. కనీసం ఒకటి రెండు హిట్స్ సాధిస్తేనే ఆమె మళ్లీ టాప్ రేసులోకి రావచ్చని అంటున్నారు.



# పెద్దిలో స్పెషల్ సాంగ్ కోసం సంయుక్త మీనన్

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్, ఉప్పెన ఫేమ్ బుచ్చిబాబు సానా కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న భారీ ప్రాజెక్ట్ 'పెద్ది'. ఈ సినిమా అనౌన్స్ చేసినప్పటి నుండి దీనిపై అంచనాలు ఆకాశాన్ని తాకాయి. తాజాగా ఈ సినిమా గురించి ఒక క్రేజీ అప్‌డేట్ సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. ఈ సినిమాలో ఒక ప్రత్యేక గీతం కోసం 'గోల్డెన్ లెగ్' సంయుక్త మీనన్‌ను ఎంపిక చేసినట్లు తెలుస్తోంది. రామ్ చరణ్ సినిమాల్లో పాటలు, ముఖ్యంగా మాస్ సాంగ్స్ ఏ రేంజ్‌లో ఉంటాయో ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. 'పెద్ది' కోసం ఆస్కార్ విజేత ఏఆర్ రెహమాన్ అదిరిపోయే ట్యూన్ సిద్ధం చేశారని సమాచారం. ఈ మాస్ నంబర్‌లో రామ్ చరణ్ సరసన సంయుక్త మీనన్ ఆడిపాడనుందనే వార్త ఇప్పుడు ఇండస్ట్రీలో హాట్ టాపిక్ అయ్యింది. సంయుక్త తొలిసారిగా అఖండ 2 లో బాలయ్య సరసన జాజికాయ అనే స్పెషల్ సాంగ్ లో నటించి మెప్పించింది. ఇప్పుడు మరోసారి స్పెషల్ సాంగ్‌లో మెగా హీరోతో స్క్రీన్ షేర్ చేసుకోవడం విశేషం. అయితే ఈ స్పెషల్ సాంగ్ లో చరణ్ సరసన మానస వారణాసి, మృణాల్ ఠాకూర్, పూజాహెగ్డే వంటి భామల పేర్లు వినిపించాయి కానీ చివరికి సంయుక్తకు డైరెక్టర్ బుచ్చిబాబు గ్రీన్ సిగ్నల్ ఇసినట్టు తెలుస్తోంది. ఉత్తరాంధ్ర నేపథ్యంలో సాగే స్పోర్ట్స్ డ్రామాగా 'పెద్ది' రూపొందుతోంది. ఇందులో రామ్ చరణ్ మునుపెన్నడూ లేని విధంగా ఒక కొత్త లుక్‌లో కనిపించబోతున్నారు.

# మూడో టీ20లోనూ భారత మహిళల జట్టు వరుసగా ఓటమి



సౌతాఫ్రికా పర్యటనలో భారత మహిళల జట్టు వరుసగా మూడో టీ20లోనూ ఓటమిపాలైంది. జొహెన్నస్?బర్గ్ వేదికగా ఆతిథ్య సౌతాఫ్రికాతో తాజాగా జరిగిన మూడో మ్యాచ్?లో భారత్ 9 వికెట్ల తేడాతో ఓడిపోయింది. టీమ్ఇండియా నిర్దేశించిన 193 పరుగుల భారీ టార్గెట్?ను సఫారీ జట్టు కేవలం 1 వికెటే కోల్పోయి 16.3 ఓవర్లలోనే ఛేధించడం విశేషం. కెప్టెన్ లారా వోల్వార్ట్ (115 పరుగులు, 53 బంతుల్లో) సూపర్ సెంచరీతో అదరగొట్టగా, సున్ లస్ (64లి పరుగులు) హాఫ్ సెంచరీతో రాణించింది. దీంతో సౌతాఫ్రికా ఘన విజయం సాధించింది. భారత్ బౌలర్లలో శ్రేయాంక పాటిల్ మాత్రమే వికెట్ తీయగలిగింది. అంతకుముందు బ్యాటింగ్ చేసిన టీమ్ఇండియా నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్లకు 192 పరుగులు చేసింది. ఓపెనర్ షఫాలీ వర్మ (64 పరుగులు), కెప్టెన్ హర్మన్?ప్రీత్ కౌర్ (66 పరుగులు) హాఫ్ సెంచరీలతో మెరిశారు. స్మృతి మంధాన (37 పరుగులు) ఫర్వాలేదనిపించింది. సౌతాఫ్రికా బౌలర్లలో మ్లాబా 2, నదైన్ డి క్లర్క్ 1 వికెట్ దక్కించుకున్నారు. కాగా, తాజా విజయంతో ఐదు మ్యాచ్?ల టీ20 సిరీస్?ను సౌతాఫ్రికా 3-0తో దక్కించుకుంది. తొలి రెండు మ్యాచ్?ల్లోనూ టీమ్ఇండియా ఓడింది. ఇరుజట్ల మధ్య నామమాత్రపు నాలుగో టీ20 మ్యాచ్ ఏప్రిల్ 25న జరగాల్సి ఉంది. వాస్తవానికి ఈ పర్యటనలో భారత్ గత రెండు మ్యాచ్?ల్లో కంటే ఈసారి బ్యాటింగ్?లో మెరుగ్గా రాణించింది. సిరీస్? దక్కించుకోవాలంటే కచ్చితంగా నెగ్గాల్సిన మ్యాచ్?లో తొలుత బ్యాటింగ్?కు దిగింది. ఓపెనర్లు మంధాన- షఫాలీ మంచి ఆరంభం ఇచ్చారు. వన్?డౌన్?లో జెమీమా రోడ్రిగ్స్ (0) విఫలమైనా, కెప్టెన్ హర్మన్ చెలరేగింది. ఓపెనర్లు ఇచ్చిన శుభారంభాన్ని కొనసాగిస్తూ జోరును ప్రదర్శించింది. 173.68 స్ట్రైక్ రేట్?తో 66 రన్స్ చేసింది. చివర్లో రిచా ఘోష్ (18లి) కూడా బాగా ఆడింది. దీంతో భారత్ భారీ స్కోర్ చేసింది. ఇంతటి స్కోర్ చేయడంతో టీమ్ఇండియా గెలుస్తుందని అనుకున్నారంతా. కానీ సౌతాఫ్రికా ఇన్నింగ్స్ ప్రారంభం అయ్యాక అంచనాలు తారుమారయ్యాయి. ఓపెనర్లు వోల్వార్ట్, లుస్ రెచ్చిపోయారు. ఆకాశమే హద్దుగా చెలరేగిపోయారు.

## నిజమే.. నాకు ఒళ్లంతా ఈగో ఉంది..



ఐపీఎల్ 2026 సీజన్‌లో రాజస్థాన్ రాయల్స్ తరపున ఆడుతున్న స్టార్ ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా తనలోని కొత్త కోణాన్ని ఆవిష్కరించారు. బుధవారం లక్నో సూపర్ జెయింట్స్ (ఎల్ఎస్‌జీ)పై రాజస్థాన్ విజయం సాధించిన తర్వాత జడేజా చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు క్రికెట్ ప్రపంచంలో చర్చనీయాంశంగా మారాయి. తన వ్యక్తిగత రికార్డుల కంటే జట్టు ప్రయోజనాలే ముఖ్యమని చాటిచెప్పిన జడేజా, ఆట పట్ల తనకున్న నిబద్ధతను చాటుకున్నారు. ఐపీఎల్ 2026లో చెన్నైని వీడి రాజస్థాన్ రాయల్స్ లో చేరిన జడేజాకు కొన్ని మ్యాచ్‌ల్లో పూర్తి స్థాయిలో బౌలింగ్ చేసే అవకాశం రావడం లేదు. తన కోటాలో ఉన్న 4 ఓవర్లను పూర్తి చేయకముందే కెప్టెన్ బౌలింగ్ ఆపేస్తున్నా, జడేజా ఏమాత్రం అసహనానికి గురికావడం లేదు. దీనిపై స్పందిస్తూ.. "నేను మైదానంలోకి అడుగుపెట్టే ముందే నాకు ఉన్న ఈగోను హోటల్ గదిలోనే వదిలేసి వస్తాను. జట్టు నన్ను ఏ బాధ్యత కోరినా అది నెరవేర్చడమే నా లక్ష్యం. వ్యక్తిగత ప్రదర్శన కంటే టీమ్ గెలుపే ముఖ్యం" అని జియో హాట్‌స్టార్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో పేర్కొన్నారు. లక్నోతో జరిగిన మ్యాచ్‌లో జడేజా 29 బంతుల్లో 43 పరుగులు చేసి అజేయంగా నిలిచారు. చివరి వరకు క్రీజులో ఉండటం వల్లే రాజస్థాన్ 159 పరుగుల గౌరవప్రదమైన స్కోరు చేయగలిగింది. "నేను గనుక 17 లేదా 18వ ఓవర్లో అవుట్ అయి ఉంటే, మేము మరో 20-25 పరుగులు తక్కువ చేసేవాళ్లం. అప్పుడు లక్నోకు లక్ష్యం సులువయ్యేది. కానీ వికెట్ కండిషన్స్ అర్థం చేసుకుని నెమ్మదిగా బౌలింగ్ చేయడం మాకు కలిసొచ్చింది" అని జడేజా వివరించారు. ఈ మ్యాచ్‌లో ఆయన బ్యాటింగ్‌తో పాటు 4 ఓవర్లలో 29 పరుగులిచ్చి ఒక కీలక వికెట్ కూడా తీశారు. మరోవైపు లక్నో కెప్టెన్ రిషబ్ పంత్ బ్యాటింగ్ తీరుపై మాజీ కోచ్ సంజయ్ బంగర్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. కేవలం మూడు బంతులు ఆడి, అనవసరమైన షాట్‌కు ప్రయత్నించి డకౌట్ అవ్వడం బాధ్యతారాహిత్యమని బంగర్ అన్నారు. పంత్‌కు అంతర్జాతీయ స్థాయిలో ఆడిన అనుభవం ఉన్నప్పటికీ, పరిస్థితులకు తగ్గట్టుగా ఆడకుండా వికెట్ పారేసుకోవడం జట్టు ఓటమికి కారణమైందని ఆయన విశ్లేషించారు. ఈ మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్

# ముంబైపై చెన్నై ఘనవిజయం

### శాంసన్ సూపర్ సెంచరీ

### మెరిసిన అకీల్, నూర్

ముంబై : ఐపీఎల్‌లో ఐదుసార్లు చాంపియన్లు చెన్నై సూపర్ కింగ్స్(సీఎస్‌కే), ముంబై ఇండియన్స్ మధ్య వాంఖడేలో గురువారం జరిగిన పోరులో సీఎస్‌కేనే విజయం వరించింది. క్రికెట్ అభిమానులు 'ఎల్‌క్లాసికో'గా పిలుచుకునే ఈ పోరును చెన్నై మొదట బ్యాట్‌తో తర్వాత బంతితో సత్తాచాటి పూర్తిగా ఏకపక్షంగా మార్చేసింది. సీఎస్‌కే నిర్దేశించిన 208 పరుగుల ఛేదనలో స్పిన్నర్లు అకీల్ హోసేన్ (4/17) నాలుగు వికెట్ల ప్రదర్శనకు తోడు నూర్ అహ్మద్ (2/23) స్పిన్ మాయాజాలానికి విలవిల్లాడిన ముంబై.. 19 ఓవర్లలో 104 పరుగులకు కుప్పకూలింది. దీంతో103 పరుగుల తేడాతో ఘనవిజయం సాధించిన చెన్నై ఐదో స్థానానికి ఎగబాకగా, ముంబై ఐదో ఓటమితో ఎనిమిదో స్థానంలో ఉంది. తిలక్ వర్మ (37), సూర్యకుమార్ (36) మినహా మిగిలినవారంతా సింగిల్ డిజిట్‌కే పరిమితమయ్యారు. మొదట టాస్ నెగ్గి బ్యాటింగ్‌కు వచ్చిన చెన్నై.. శాంసన్ (54 బంతుల్లో 101 నాటౌట్, 10 ఫోర్లు, 6 సిక్స్‌లు) శతకంతో కదం తొక్కడంతో నిర్ణీత ఓవర్లకు 6 వికెట్లు నష్టపోయి 207 పరుగులు చేసింది. ఘజన్‌ఫర్ (2/25), అశ్వని (2/37) చెరో రెండు వికెట్లు తీశారు.

### స్పిన్ ఉచ్చులో చిక్కుకుని..

11/3. భారీ ఛేదనలో 3 ఓవర్లకు ముంబై స్కోరది. తొలి ఓవర్లోనే అకీల్.. డానిష్‌ను ఔట్ చేసి వికెట్ల పతనానికి శ్రీకారం చుట్టగా రెండో ఓవర్లో ముకేశ్.. ప్రమాదకర డికాక్ (7)ను క్లీన్‌బౌల్డ్ చేశాడు. తన రెండో ఓవర్లో అకీల్..





నమన్‌నూ డకౌట్ చేయడంతో ముంబై ఆత్మరక్షణలో పడింది. అప్పట్నుంచి ఆ జట్టు లక్ష్యం దిశగా అడుగులు వేయలేకపోయింది. పవర్ ప్లేలో సూర్య, తిలక్ క్రీజులో ఉన్నా ఆ జట్టు చేసింది 29 పరుగులే. సుమారు 9 ఓవర్ల పాటు క్రీజులో ఉన్న వీరిద్దరూ పెద్దగా బ్యాట్ ఝుళిపించలేకపోవడంతో సాధించాల్సిన రన్‌రేట్ భారీగా పెరిగిపోయింది. అకీల్ తన రెండో స్పెల్‌కు బౌలింగ్‌కు వచ్చి ముంబై ఓటమిని ఖరారు చేశాడు. అతడు విసిరిన 11వ ఓవర్లో ఐదో బంతికి తిలక్‌ను బోల్తా కొట్టించి 73 పరుగుల నాలుగో వికెట్ భాగస్వామ్యానికి ముగింపు పలికాడు. నూర్ 13వ ఓవర్ వరుస బంతుల్లో హార్దిక్ (1), రూథర్‌ఫర్డ్‌ను వెనక్కిపంపాడు. అకీల్ తన ఆఖరి ఓవర్లో సూర్యను కూడా ఔట్ చేయడంతో చెన్నై విజయం ఖాయమైంది. ఆ తర్వాత ముంబై బ్యాటర్ల పోరాటం ఆ జట్టు స్కోరుబోర్డును వంద పరుగుల మార్కును దాటించడం కోసమే సాగింది.

### చేట సూపర్ ఇన్నింగ్స్

ఈ సీజన్‌కు ముందు భారీ అంచనాలతో చెన్నైకి ట్రేడ్ అయి తొలి మూడు మ్యాచ్‌లలో విఫలమైనా తర్వాత దుమ్మురేపుతున్న చేట (శాంసన్).. ముంబైతో మ్యాచ్‌లోనూ కదం తొక్కి ఈ సీజన్‌లో రెండో శతకం బాదాడు. మిగిలిన బ్యాటర్లలో ఎవరూ 25 పరుగుల మార్కును దాటకపోయినా సంజూకు అండగా నిలిచి సీఎస్‌కే భారీ స్కోరు చేయడంలో అతడికి తోడ్పాటు అందించారు. మూడు బౌండరీలు, ఓ సిక్స్‌తో జోరు మీద కనిపించిన కెప్టెన్ రుతురాజ్ (22)ను ఘజన్‌ఫర్ మూడో ఓవర్లోనే వెనక్కి పంపినా పవర్ ప్లేలో సంజూ జోరుకు ముంబై అడ్డుకట్ట వేయలేకపోయింది. హార్దిక్ 4వ ఓవర్లో 4, 6, 4, 4 రాబట్టిన అతడు.. బుమ్రా ఓవర్లోనూ కళ్లుచెదిరే సిక్స్‌తో అలరించాడు. మూడు బౌండరీలతో ఊపు మీద ఉన్న సర్ఫరాజ్ (14)ను పవర్ ప్లే ఆఖరి ఓవర్లో శాంట్నర్ క్లీన్‌బౌల్డ్ చేయడంతో సీఎస్‌కే రెండో వికెట్ కోల్పోయింది. దూబే (5) సైతం నిరాశపరిచినా చెన్నై భారీ ఆశలు పెట్టుకున్న బ్రెవిస్ (11 బంతుల్లో 21, 1 ఫోర్, 2 సిక్స్‌లు) ఎక్కువసేపు క్రీజులో నిలువలేకపోయాడు. అశ్వని 11వ ఓవర్లో బౌండరీతో ఫిఫ్టీ పూర్తిచేసిన సంజూ.. కార్తీక్ (18) అండతో స్కోరుబోర్డును ముందుకు నడిపించాడు. కార్తీక్‌ను బుమ్రా, ఒవర్టన్ (15)ను అశ్వని ఔట్ చేయడంతో సీఎస్‌కే 200 మార్కును అందుకుంటుందా? అని అనిపించింది. కానీ క్రిష్ చివరి ఓవర్లో తొలి బంతికే సిక్స్ బాది 90లలోకి వచ్చిన చేట.. నాలుగో బంతికి మరో సిక్స్, లాస్ట్ బాల్‌కు ఫోర్ కొట్టి ఈ సీజన్‌లో రెండో శతకాన్ని నమోదు చేశాడు.

# ఐపీఎల్ పాయింట్స్ టేబుల్‌లో పంజాబ్ హవా

ఐపీఎల్ మ్యాచ్‌లు క్రికెట్ ఫ్యాన్స్‌కు మస్త్ మజాను అందిస్తున్నాయి. ఫోర్లు, సిక్సర్లతో బ్యాట్స్‌మెన్లు హోరెత్తిస్తుంటే.. అదిరిపోయే బంతులతో బౌలర్లు దుమ్ములేపుతున్నారు. మొదట్లో బ్యాట్స్‌మెన్ పూర్తి ఆధిపత్యం చెలాయించగా.. ఇప్పుడు బౌలర్ల హవా మొదలైంది. బుధవారం లక్నోలోని ఎకానా క్రికెట్ స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్, లక్నో సూపర్ జెయింట్స్ మ్యాచ్‌లో బౌలర్ల హవా కొనసాగింది. మొదట బ్యాటింగ్ చేసిన రాజస్థాన్.. ఆరు వికెట్ల నష్టానికి 159 పరుగులు చేసింది. అనంతరం లక్నో జట్టు 18 ఓవర్లలో కేవలం 119 పరుగులకే ఔట్ అయింది. ఇప్పటివరకు అన్ని జట్లు ఆరు మ్యాచ్‌లు ఆడేయగా.. కొన్ని జట్లు 7 మ్యాచ్‌లు కూడా ఆడేశాయి. పంజాబ్ కింగ్స్ ఈ సీజన్‌లో కూడా దూసుకెళ్తోంది. ఆడిన ఆరు మ్యాచ్‌ల్లో ఐదు విజయాలు సాధించగా.. ఒక మ్యాచ్ వర్షం కారణంగా రద్దయింది. 11 పాయింట్లతో టాప్ ప్లేస్‌లో నిలిచింది. లక్నోపై విజయంతో రాజస్థాన్ రాయల్స్ రెండోస్థానానికి చేరింది. 7 మ్యాచ్‌ల్లో ఐదు విజయాలు సాధించింది. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఐదు మ్యాచ్‌ల్లో నాలుగు మ్యాచ్‌ల్లో విజయం సాధించి.. 8 పాయింట్లతో మూడోస్థానంలో ఉంది. సన్‌రైజర్స్ హైదరాబాద్ 7 మ్యాచ్‌లు ఆడగా.. నాలుగు విజయాలు సాధించింది. 8 పాయింట్లతో



నాలుగోస్థానంలో ఉంది. ఢిల్లీ క్యాపిటల్స్ టీమ్ 5 మ్యాచ్‌లు ఆడగా.. మూడింట గెలుపొందింది. ఢిల్లీ ఖాతాలో ఆరు పాయింట్లు ఉండగా.. పాయింట్ల పట్టికలో ఐదోస్థానంలో ఉంది. గుజరాత్ టైటాన్స్ ఐదు మ్యాచ్‌ల్లో మూడు విజయాలతో ఆరోస్థానంలో ఉంది. ఈ సీజన్‌లో తొలి మ్యాచ్‌లో గెలుపొందిన ముంబై ఇండియన్స్.. ఆ తరువాత వరుసగా నాలుగు మ్యాచ్‌ల్లో ఓటమిపాలైంది. చివరి మ్యాచ్‌లో గెలుపొంది రెండో విజయం ఖాతాలో వేసుకుంది. నాలుగు పాయింట్లో ఏడోస్థానంలో ఉంది. చెన్నై సూపర్ కింగ్స్ జట్టు ఈ సీజన్‌లో కూడా ఆశించిన స్థాయిలో రాణించడం లేదు. ఆరు మ్యాచ్‌లు ఆడగా.. కేవలం రెండు విజయాలతో 8వ స్థానంలో ఉంది. ఇక లక్నో సూపర్ జెయింట్స్ పర్ఫామెన్స్ మరీ తీసికట్టుగా ఉంది. ఏడు మ్యాచ్‌ల్లో రెండు విజయాలతో కింది నుంచి రెండోస్థానంలో ఉంది. కోల్‌కతా నైట్ రైడర్స్ మాత్రం ప్లే ఆఫ్ రేసు నుంచి అన్ని జట్ల కంటే బాగా వెనుకపడిపోయింది. ఏడు మ్యాచ్‌ల్లో ఒకే విజయం సాధించింది. ఒక మ్యాచ్ వర్షం కారణంగా రద్దయింది. మూడు పాయింట్లతో చివరిస్థానంలో ఉంది. మిగిలిన 7 మ్యాచ్‌ల్లో కనీసం ఆరు మ్యాచ్‌లు గెలిస్తే ప్లే ఆఫ్ రేసులో ఉంటుంది. ఇప్పటివరకు ఈ సీజన్‌లో అత్యధిక పరుగులతో సన్‌రైజర్స్ హైదరాబాద్ ఓపెనర్ అభిషేక్ శర్మ టాప్‌లో ఉన్నాడు. 7 మ్యాచ్‌ల్లో 323 పరుగులతో ఆరెంజ్ క్యాప్ హోల్డర్‌గా ఉన్నాడు. హెన్రిచ్ క్లాసెన్ (283), శుభ్‌మన్ గిల్ (265) రెండు, మూడు స్థానాల్లో ఉన్నారు. లక్నో బౌలర్ ప్రిన్స్ యాదవ్ 13 వికెట్లతో పర్పుల్ హోల్డర్‌గా ఉన్నాడు. ఆ తరువాతి స్థానాల్లో అన్షుల్ కాంబోజ్ (13), ఈషాన్ మలింగ (12) ఉన్నారు.

# 2028 ఒలింపిక్స్‌లో అధికారికంగా క్రికెట్

తొలిసారిగా ఒక క్రీడ మ్యాచ్ సమయాలను భారతీయ ప్రామాణిక సమయానికి అనుగుణంగా రూపొందించడం విశేషం. భారత ఉపఖండంలోని వంద కోట్లకు పైగా ఉన్న క్రికెట్ అభిమానులను ఆకర్షించేందుకు నిర్వాహకులు ఈ నిర్ణయం తీసుకున్నారు. లాస్ ఏంజిల్స్ స్థానిక కాలమానం ప్రకారం మ్యాచ్‌లు ఉదయం 9 గంటలకు, సాయంత్రం ఆరున్నర గంటలకు ప్రారంభమవుతాయి. ఇది భారత కాలమాన ప్రకారం వరుసగా రాత్రి 9.30 గంటలకు, ఉదయం 7 గంటలకు అవుతుంది. ఈ సమయాలు భారత టీవీ ప్రేక్షకులకు, డిజిటల్ వీక్షకులకు అత్యంత అనుకూలమైనవి.

ప్రపంచంలో రెండో అత్యంత ప్రజాదరణ పొందిన క్రీడ అయినప్పటికీ, ఒలింపిక్ వేదికపై కనిపించి దశాబ్దాలు దాటిపోయింది. చివరిసారిగా 1900 పారిస్ ఒలింపిక్స్‌లో క్రికెట్ మ్యాచ్‌లు జరిగాయి. సరిగా 128 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత 2028 లాస్ ఏంజిల్స్ ఒలింపిక్ క్రీడల్లో మళ్లీ మెరవబోతోంది. 2023 అక్టోబర్‌లో ముంబైలో జరిగిన అంతర్జాతీయ ఒలింపిక్స్ కమిటీ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. లాస్ ఏంజిల్స్ 2028 నిర్వాహకులు క్రికెట్ పోటీల కోసం దక్షిణ కాలిఫోర్నియాలోని పామోనాలో ఉన్న ఫెయిర్ గ్రౌండ్స్‌ను వేదికగా ఎంపిక చేశారు. ఈ చారిత్రక మైదానంలో బుధవారం నాడు స్టేడియం నిర్మాణ పనులకు శంకుస్థాపన జరిగింది. ఈ స్టేడియం సుమారు పదివేల కంటే ఎక్కువ మంది ప్రేక్షకులు కూర్చునే సామర్థ్యంతో నిర్మించబోతున్నారు. అంతర్జాతీయ ప్రామాణాలతో కూడిన ఈ ప్రీమియర్ క్రికెట్ స్టేడియం పురుషుల, మహిళల పోటీలకు ఆతిథ్యం ఇవ్వనుంది. ఈ నిర్మాణ పనుల ప్రారంభాన్ని అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ ఒక మైలురాయిగా అభివర్ణించింది. ఒలింపిక్ చరిత్రలో

